ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 251, పేజీలు - 09

మంగళవారం, డిసెంబర్ 19, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9685824338
STOOP TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION., CHATRINAKA

హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- స్వాగతం పలికిన గవర్నర్, సీఎం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శీతాకాల విడది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతి పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.కాగా, ఐదు రోజులపాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేస్తారు. తిరిగి డిసెంబర్ 23న ఢిల్లీకి వెళ్లనున్నారు. 6లో

లోక్ సభ నుంచి మరో 33మంది ఎంపీల సస్పెన్షన్

- 47కు చేరిన ఎంపీల బహిష్కరణలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ లో చొరబాట్ల వ్యవహారంపై సోమవారం కూడా ఉభయసభల్ని కుదిపేసింది. దీనిపై నిరసనలు వ్యక్తం చేస్తున్న ఎంపీలకు సమాధానం చెప్పాల్సిన కేంద్రం తప్పించుకుంటోంది. సోమవారం కూడా విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో ఉభయసభల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఎంపీలకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన లోక్ సభ స్పీకర్ వారు వినకపోవడంతో మరో 33 మంది ఎంపీల్ని సస్పెండ్ చేశారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై నిరసన 6లో

రైతుబంధులో కీలక మార్పులు

- కండీషన్స్ అప్లై

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం రైతుబంధు పథకం పునఃసమీక్షిస్తోంది. ఈ యాసంగి సీజన్ వరకూ గతంలో మాదిరిగానే ఎలాంటి పరిమితులూ లేకుండా రైతుబంధు పంపిణీ చేసి వచ్చే వానాకాలం(ఖరీఫ్) సీజన్ నుంచి 10 ఎకరాల పరిమితితో రైతుభరోసా పేరిట నగదు పంపిణీ చేసేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. పదికి మించి ఎన్ని ఎకరాలు ఉన్నా పది ఎకరాలకు మాత్రమే రైతుభరోసా ఇవ్వనున్నట్టు సమాచారం. అంటే ఒక రైతుకు 15 ఎకరాలుంటే 10 ఎకరాలకే రైతు భరోసా వస్తుంది. మిగతా ఐదెకరాలకూ రాదు. అలాగే ఇప్పటిదాకా ఎకరానికి రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ.10 వేలు పంపిణీ చేస్తుండగా వచ్చే సీజన్ నుంచి ఒక పంటకు ఎకరానికి రూ.7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేల చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిసింది.

పరిమితులు ప్రతిపాదనలు

రైతుభరోసా పథకానికి పరిమితులు విధించినా లబ్ధిదారుల సంఖ్య ఏమాత్రం తగ్గదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది పట్టాదారులుండగా వీరందరికీ రైతుభరోసా అందుతుంది. రాష్ట్రంలో 10 ఎకరాల నుంచి 54 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు 1.15 లక్షల మంది ఉన్నారు. వీరి పేరిట 12.50 లక్షల ఎకరాల భూమి ఉంది. అయితే పదెకరాల పరిమితి పెడితే 1.15 లక్షల మందికి 11.50 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం అందించాల్సి వస్తుంది.

లక్ష ఎకరాలకు కట్

కటాఫ్ విధించటం ద్వారా కేవలం లక్ష 6లో

తెలంగాణ కొత్త ప్రభుత్వం రైతుబంధు(రైతు భరోసా) పథకంలో మార్పులకు నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. పెట్టుబడి సాయానికి పరిమితులు విధించాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఎవరికి పథకం వర్తింపచేయాలనే దాని పైన మార్గదర్శకాలు సిద్ధం అవుతున్నాయి. 5 ఎకరాల్లోపు ఉన్న వారు రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం మంది రైతులు ఉన్నారు. ఎకరా లోపు రైతులు 22.55 లక్షల మంది ఉన్నట్లు తేల్చారు. దీంతో ప్రభుత్వ నిర్ణయం సంచలనంగా మారుతోంది.

ప్రతీ పేదవాడికి ఖరీదైన వైద్యం

- ఆరోగ్య శ్రీ పరిమితి రూ.25 లక్షలు - కొత్త ఫీచర్లతో స్మార్ట్ కార్డుల పంపిణీ
- అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఖరీదైన వైద్యం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'వైఎస్సార్ ఆరోగ్య శ్రీ' పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే అవగాహన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పేద ప్రజలకు ఈ పథకం ఓ వరమని, అందుకే పరిమితి రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. 'వైద్యం కోసం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్య శ్రీ కిందకు వస్తుంది. ఆరోగ్య శ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచుతున్నాం. ఈ పథకం కింద చికిత్సలనూ పెంచాం. రాష్ట్రంలో 2,513 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలను అందిస్తున్నాం. ఏ పేదవాడు వైద్యం కోసం అప్పులు చేయకూడదనే ఈ పథకం అమలు చేస్తున్నాం.' అని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజనీ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులు

ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త ఫీచర్లతో ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీకి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. క్యూఆర్ కోడ్ తో కార్డులో లబ్ధిదారుని ఫోటో, ఇతర వివరాలు తెలుస్తాయని చెప్పారు. రాష్ట్రంలో 1.40 కోట్ల మంది ఆరోగ్య శ్రీ పరిధిలోకి వస్తారని, అందరికీ సేవల్ని విస్తరించాలన్న లక్ష్యంతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని అన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు అందించాలని, ఉచిత వైద్యంపై అవగాహన కల్పించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలు 6లో

- పార్లమెంట్ స్థానాల వారీగా ఇంఛార్జీల నియామకం
- నామినేటెడ్ పోస్టుల భర్తీ అతి త్వరలో
- కాంగ్రెస్ పీఏసీ భేటీలో కీలక నిర్ణయాలు

తెలంగాణ నుంచే సోనియా గాంధీ పోటీ

- పీఏసీ తీర్మానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో (2024) తెలంగాణ నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి సోనియా గాంధీ పోటీ 6లో

తెలంగాణలో పెరిగిన చలి

- గజగజ వణుకుతున్న జనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో క్రమంగా చలి తీవ్రత పెరుగుతోంది. మొన్నటి వరకు వర్షాలతో చలి తక్కువగా ఉన్నా తాజాగా పెరుగుతోంది. నైట్ కాకుండా డే టైమ్ లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వచ్చే మూడు రోజుల్లో కూడా రాష్ట్రంలో చలి పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. చలి పెరగడంతో వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతోన్నాయి. ఆదివారం పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో కనిష్ఠంగా 12.3 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అయింది. నిర్మల్ జిల్లా పెంబిలో 13.1, సిద్దిపేట జిల్లా కొండపాకలో 13.5, జగిత్యాల జిల్లా మల్లాపూర్ లో 13.6, మంచిర్యాల జిల్లా జిన్నారంలో 13.9, పెద్దపల్లి జిల్లా మంథనిలో 13.9 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదయింది. సోమవారం కూడా చలి తీవ్రత కొనసాగుతోందని వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా డిసెంబర్, జనవరిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇటు దక్షిణ తెలంగాణలో కూడా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రానున్న రెండు రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 నుంచి 15 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ అధికారులు పేర్కొంచున్నారు. తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో 6లో

మళ్లీ విజృంభణ తప్పదా.?

- కేరళలో గుర్తించిన కొత్తరకం వేరియంట్ జేఎన్.1
- కరోనా వైరస్తో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు
- టెస్టింగ్‌లను పెంచాలని కేంద్రం సూచనలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో మరోసారి కరోనా వైరస్ కేసులు పెరుగుతుండటం కేరళలో జేఎన్.1 కొత్తరకం వేరియంట్ వెలుగులోకి రావడంతో ఆందోళన కలిగిస్తోంది. చాలా రోజుల తర్వాత దేశంలో ఐదు కరోనా మరణాలు సోమవారం నమోదయ్యాయి. కోవిడ్-19 కారణంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోగా కేరళలోనే నలుగురు ఉన్నారు. దేశంలో మరోసారి కరోనా వైరస్ వ్యాప్తి సంకేతాలు వెలువడుతున్నాయి. 6లో

ముగిసిన యువగళం

- చివరిరోజు పైలాన్ ఆవిష్కరించిన లోకేష్

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సోమవారం ఆఖరి రోజు. చివరి రోజు ఆయన మరింత హుషారుగా కనపడ్డారు. యువగళం ముగింపు రోజు కావడంతో ఆయనతో కలసి నడిచేందుకు జనం పోటీ పడ్డారు. లోకేష్ తల్లి భువనేశ్వరి, అత్త నందమూరి వసుంధర ఇతర కుటుంబ సభ్యులు ఆయనతో కలసి నడిచారు. యాత్రను పూర్తి చేసిన తర్వాత నేడు గ్యాప్ ఇచ్చి రేపు (బుధవారం) విజయనగరం జిల్లా భోగాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. చివరి రోజు గాజువాక నియోజకవర్గం జివిఎంసి వడ్లమూడి జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు లోకేష్. తల్లి భువనేశ్వరి, అత్త నందమూరి వసుంధరా దేవి, ఇతర కుటుంబసభ్యులతో కలసి ఆయన ముందుకు నడిచారు. యాత్ర చివరి రోజు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఆయనతో కలసి నడిచేందుకు 6లో

దేశంలో భారీ పేలుళ్ల కుట్ర భగ్నం

- 8 మంది ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ

బెంగుళూరు (ప్రశ్న న్యూస్) భారతదేశంలో భారీ బాంబు పేలుళ్లకు ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థ పన్నిన కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ భగ్నం చేసింది. నాలుగు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించిన ఎన్ఐఏ ఉగ్ర సంస్థకు చెందిన 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. అంతేగాక, భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలకు సంబంధించిన ముడి సరకు, ఉగ్ర కుట్రకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, మహారాష్ట్రలోని పుణె, ముంబై, జార?ండ్‌లోని జంశెద్పూర్, బొకారో సహా ఢిల్లీలో ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. కర్ణాటక, మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ పోలీసుల 6లో

సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

- మిడ్ మానేరు బాధితుల సమస్యలపై వినతి

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయమంటూ లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను లేఖలో సంజయ్ ప్రస్తావించారు. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా 6లో

వికలాంగురాలు కి వీల్ చైర్ అందజేసిన

జెసి వేంకటేశ్వర్లు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)వెల్దుర్తి మండలం లోని కుకునూర్ గ్రామానికి చెందిన ,పోతుల మల్లేష్ కూతురు పోతుల తేజశ్రీ కి అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు వీల్ చైర్ ను అందించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో పోతుల తేజశ్రీ తో ,పాటు తన తండ్రి పోతుల మల్లేష్ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ,జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు కు విన్నవించుకున్నారు.తేజశ్రీ నడవలేని పరిస్థితిలో ఉందని ,ఆమెకు 90శాతం వైకల్యం ఉందని , పేదరికం లో ఉన్నామని,సహాయం చేయమని లిఖిత పూర్వకంగా ధరఖాస్తు ను అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు కు, తండ్రితో కలసి తేజశ్రీ అందించారు. పూర్తి గా నడవలేని స్థితిలో ఉన్న తేజశ్రీ ని చూసి చలించిన అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరిత గతిన వీల్ చైర్ అందించారు.ఈ కార్యక్రమం లో డి ర్ ఓ పద్మాశ్రీ, డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సృజన టెక్ ఫెస్ట్ ను వినియోగించుకోవాలి .

మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే .స్ లత,

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)ఈ నెల 21 న జిల్లా స్థాయి లో జరిగే "సృజన టెక్ ఫెస్ట్ ను" సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.సృజన టెక్ ఫెస్ట్ అనేది సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్,డిప్లొమా ఎడ్యుకేషన్ విద్యార్థుల్లో మంచి సృజనాత్మక ఆలోచనలను,నూతన పరిశోధనలు ,నూతన ఆవిష్కరణలు కోసం ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 21 ఉదయం 10 గంటలకు మెదక్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే సృజన టెక్ ఫెస్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల నుంచి సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొని వారి అలోచల,సృజనాత్మకత , నైపణ్యాభివృద్ధి మెరుగు పరుచు కోవలని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి .

జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు.

మెదక్ ప్రతినిధి(ప్రశ్న న్యూస్) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించారు.సోమవారం ధరణి కి సంబంధించిన సమస్యలపై, మున్సిపల్ పరిధిలో అనుమతులు, ఇతర ధ్రువపత్రాల జారి, ఉపాధి, ఉద్యోగం వంటి అంశాలపై ఫిర్యాదులు, దళిత బందు,బీసీ బందు డబుల్ బెడ్ రూం, పెన్షన్ లు మొత్తం 87 పిర్యాదులు వచ్చాయన్నారు.ఈ సందర్భా%శీ%గా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేటి ఫిర్యాదులలో ఎక్కువ ఫిర్యాదులు భూములకు సంబంధించి, ఉద్యోగం, ఉపాధి తదితర ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు వాటిని, త్వరితగతినపరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మ శ్రీ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,డీపీవో సాయి బాబా, డిఇఓ రాధా కిషన్, డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ ,డీఐఈఓ సత్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా అనంతపూర్ తోలు బొమ్మలు, కోట , పోచంపల్లి, పటోళ్ల సారీస్, మహేశ్వరం, తస్సార్ , మస్లిన్, జాంధానీ, బెంగళూరు సిల్క్, గుజరాత్ బందీని, కాశ్మీరీ సిల్క్ చీరలు, రజాయి, బెడఉషీట్స్, బ్లాక్ ప్రింటింగ్ డ్రెస్ మెటీరియల్స్, చీరలు, టెర్రకోట కుండలు, పాత్రలు, మట్టి బొమ్మలు, పూలకుండీలు, డ్రైఫ్లవర్స్, లక్నో చికెంకారి డ్రెస్సులు, డెకొరేటివ్ ఐటమ్స్ మొదలైనవి ఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. దుబాయ్ నుండి విచ్చేసిన కళాకారిణి శ్రావణి తేనేటి వారి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ కర్ణాటక, మధ్యప్రదేశ్ జానపద నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో

పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్, రాఘవేంద్ర కాలనీలో జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకల సందర్భంగా జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్టమస్ కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరి సోదరమణులకు ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ సెమి క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆ దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండలని,క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవలని,ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని, ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ ముందస్తు కిస్టమస్ శుభకాంక్షలు తెలియజేశారు.అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి,గణపతి ,బస్వరాజు పాస్టర్లు రాజు,జర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం

జగిత్యాల(ప్రశ్న న్యూస్)ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలు తెలుసుకొని సాధ్యాసాధ్యాల మేరకు అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజావాణి కి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో 17 అర్జీలు పలు సమస్యలపై రావడం జరిగిందని, భూ సమస్యలు, ప్రభుత్వ పనులు, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ నెల 21 న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించనున్న సమావేశ మునకు సంబంధించిన విషయాలపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకు వివిధ పద్దుల క్రింద మంజూరు అయిన పనులు, కావలసిన నిధులు, పనుల పురోగతీ వంటి వివరాలను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ధరణీ, ప్రభుత్వ భూములు, కౌలు రైతులు, పరిపాలన అంశాల వివరాలు కూడా సమర్పించాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వసతి సౌకర్యాలు, రబీ, యాసంగి పంటలకు సాగునీరు, మహాలక్ష్మి పథకం అమలు, వంటి వివరాలను సంక్షిప్తంగా సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, మధు, ఎస్.డి.సి. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం కలెక్టరేట్ ముట్టడి

జగిత్యాల(ప్రశ్న న్యూస్) పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ వివిధ జిల్లాల నుంచి మహిళలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.సీపీఎం ఆధ్వర్యంలో పిలుపు నివ్వగా,ఆధార్ కార్డులు, దరఖాస్తులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు.కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్ రోడ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి,ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు.సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ధర్పల్లి అధ్యక్షుడిగా మిట్టపల్లి వెంకటేశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక

ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాదు రూరల్ దర్పల్లి మండలం తాజాగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా ఎన్నికై తాను నిర్మించుకున్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉన్న డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. అందులో భాగంగా ఎలక్ట్రానిక్ మీడియా ధర్పల్లి ప్రెస్ క్లబ్ సోదరులు అందరూ కలిసి ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రెస్ మిత్రులకు సమయమిచ్చి తాను పర్సనల్ గదిలో కొద్దిసేపు మాట్లాడి మీకు అండగా ఉంటా ప్రెస్ మిత్రులు అంటే నాకు చాలా గౌరవం వారి సౌకర్యాలు ఇంతవరకు ఉన్నవారు ఏమీ ఏర్పాటు చేయకపోవడం నాకు తెలియదు కానీ నాకు తెలిసినంతవరకు మీకు సహాయం చేస్తానని ప్రెస్ మిత్రులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ తరపున ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మిట్టపల్లి వెంకటేశ్వర్ కె సిక్స్, హెచ్ఎం టీవీ నిజాంబాద్ రూరల్, ప్రెస్ క్లబ్ సభ్యులు అతుకుల శ్రీకాంత్(ప్రజా ప్రశ్న ,వైబ్ న్యూస్ నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి)కార్యదర్శి మాసర్తీ మోహన్ బారతి డిజిటల్,త్రిబుల్ ఆర్ టీవీ , బి ఆర్ కే రూరల్, అరుణ్ లోకల్ టీవీ, మా టీవీ రూరల్, బసవరాజ్ తేజ టీవీ, సురేందర్ 9టీవీ రూరల్, తదితరులు పాల్గొన్నారు

అధికారుల గైహాజరుపై మండల సభలో ఆందోళన

జగిత్యాల(ప్రశ్న న్యూస్) సర్వసభ్య సమావేశాలుకు సమయానికి రావడం లేదని అధికారులపై మండల పరిషత్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు మలాసబ్లక్ష్మి ఆధ్వర్యంలో కొనసాగింది. అయితే సమయం దాటిన అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడం లేదని మండల ఎంపిటిసిలు, సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాలకు అధికారులు హాజరు కాకపోవడం సమస్యలపై ప్రస్తావించే అవకాశం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో హాజరుకాని అధికారులపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మండల సభలో విజ్ఞప్తి చేశారు.

మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

పిర్జాదిగూడ (ప్రశ్న న్యూస్) ఈ నెల 21 వ తారీకు నుండి 30వ తారీకు వరకు జగిగే జాతీయ మెగా లోక్ అధాలత్ అందరూ సద్వినియోగం చేసుకొని , పంతాలు పట్టింపులకు పోకుండా , భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో, ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను రాజీ చేసుకోవాలని మేడిపల్లి సిఐ సైదులు తెలిపారు. ఈ అదాలత్ లో పాత కేసులు, సివిల్ తగాదాలు,ఆస్తి పంపకాలు , భార్య భర్తల పంచాయితీలు , బ్యాంక్ రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , కొట్లాటలు , రోడ్ ఆక్సిడెంట్స్ కేసులు , పేకాట మరియు అక్రమ మద్యం అమ్మకాల కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కొరకై రాజి మార్గం ఉత్తమైనది. సమస్యలను సమస్యలుగా కాకుండా, పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని కోరటం జరుగుతుంది. ఇట్టి లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం కోసం ఏవైనా సందేహాలు ఉన్నట్లైతే నన్ను కానీ, సెక్టార్ ఎస్సైలను కానీ సంప్రదించవచ్చు. అలాగే ఇట్టి సందేహాల నివృత్తికి పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రాజీ చేసుకొని సహాయం పొందండి అని సిఐ తెలిపారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణకు కృషి

- నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల రాష్ట్రంలోని గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ ఆధ్వర్యంలో వచ్చేనెల 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గిరిజనులు హక్కుల పరిరక్షణ ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకెళ్తే మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. రాష్ట్రంలోని ఉన్న గిరిజనులు సంకటితమైతే సభ విజయవంతం అవుతుందన్నారు. ప్రభుత్వం తరపున, శిల్పా కుటుంబం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటుందని తెలిపారు. రేపు జరగబోయే గిరిజన శంఖారావం కార్యక్రమం విజయవంతం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో వైసిపి నాయకులు మరియు జిపిఎస్ యువజన నాయకుడు విక్రమ్ నాయక్, జిపిఎస్ నేతలు పాల్గొన్నారు.

శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవస్థానానికి అయోధ్య అక్షతలు

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) అయోధ్యలో జనవరి 22న శ్రీరామ జన్మభూమి ఆలయంలో శ్రీరామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నేపథ్యంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆ ప్రాణ ప్రతిష్ట అక్షతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ 'ప్రగతి నగర్ సంచాలన సమితి' సభ్యులచే ప్రగతి నగర్ శ్రీ పట్టాభి సీతారామాంజనేయ స్వామి దేవస్థానంకు చేర్చారు. ఆలయ కమిటీ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యుల సమక్షంలో, అక్షతలున్న కలశానికి పూజలు చేసి, శ్రీరాముని సన్నిధిలో భద్రపర్చారు.

సంచాలన సమితి ద్వారా ఈ అక్షతలను జనవరి 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి హిందూ కుటుంబానికి ఇంటింటికీ వెళ్లి అక్షతలతో పాటు అయోధ్య రామాలయం చిత్రపటం, కరపత్రం అందజేయడం జరుగుతుందని సమితి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎస్ రాజుతో పలువురు పాల్గొన్నారు.

లోకసభలో టెలికమ్యూనికేషన్ బిల్లు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో మరో కీలక బిల్‌ని ప్రవేశపెట్టింది. అదే టెలికమ్యూనికేషన్ బిల్లు 2023. దాదాపు 138 ఏళ్లుగా దేశ టెలీకమ్యూనికేషన్ సెక్టార్ ఎనిటతిజీని ఎవశ్రీవణతీజీజూష్ట ంఇబి కింద ఉండేది. ఇప్పుడీ పాత చట్టాన్ని పక్కన పెట్టి టెలీకమ్యూనికేషన్స్ బిల్‌ని తీసుకొచ్చింది. టెలీకమ్యూనికేషన్స్ ఇండస్ట్రీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బిల్‌ని రూపొందించింది. ఈ ఏడాది ఆగస్టులోనే కేబినెట్ ఈ బిల్‌కి ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ బిల్లుపై బ్రీఫింగ్ ఇచ్చారు. టెలీకమ్యూనికేషన్స్ సెక్టార్‌కి సంబంధించిన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లో సంస్కరణలు చేపట్టింది కేంద్రం. ఈ ముసాయిదా బిల్లులో ఖూ సర్వీస్‌లతో పాటు ఇంటర్నెట్ ఆధారిత మెసేజింగ్, కాలింగ్ యాప్స్‌పై నిఘా మరింత పెరగనుంది. టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్స్‌ని అందిపుచ్చుకోవడంతో పాటు భద్రత ముఖ్యమే అని తేల్చి చెబుతోంది ఈ బిల్లు. అయితే...ఎవశ్రీవఇనీఎ ఖీవణబీశ్రీజీబినీతీఎ ంబీబిష్ట్రనీతీతిబిఎ నీట ఎనిటతిజీపై అధికారాలపై కేంద్రం కొన్ని ఆంక్షల్ని ప్రతిపాదించింది. దీనిపైనే భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. కానీ...వీటిపై అధికారులతో చర్చించి కొలిక్కి తీసుకొచ్చినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకూ ఉన్న సమస్యల్ని పరిష్కరిస్తూనే అవసరమైన చోట కఠిన ఆంక్షలు విధించేలా బిల్లులో కీలక ప్రొవిజన్స్‌ని చేర్చింది కేంద్ర ప్రభుత్వం. ఈ బిల్లులో మరో కీలకమైన విషయం ఏంటంటే...ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం టెలీకమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ని తాత్కాలికంగా తమ అధీనంలోకి తీసుకోవచ్చు. టెలీకమ్యూనికేషన్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఆ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనల మధ్యే బిల్లులోని కీలక ప్రొవిజన్స్‌ని ప్రస్తావించారు. పబ్లిక్ ఎమర్జెన్సీ, విపత్తు నిర్వహణ, ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి టెలీకమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ని అధీనంలోకి తీసుకునే అధికారం ఉంటుంది.

హైదరాబాద్‌లో కొత్త మూవింగ్ విధానం

హైదారాబాద్ : ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి గతానికి భిన్నంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ కు అంతరాయం కలుగొద్దని రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా వాహనాల సంఖ్యను కూడా దాదాపు సగానికి తగ్గించాలని సూచించారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు కొత్త పద్ధతి పాటిస్తున్నారు. తన కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దు, ప్రజలను ఇబ్బంది పెట్టొద్దన్న సీఎం ఆదేశాలతో పోలీసులు ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ బయల్దేరిన తర్వాత ఐదారు సెకన్ల గ్యాప్‌తోనే పోలీసులు ట్రాఫిక్‌ను వదులుతున్నారు.జూబ్లీహిల్స్‌లో నివాసముండే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. సెక్రటేరియట్‌కు వెళ్లడానికి రోడ్ నెంబర్ 45 ద్వారా.. బాలకృష్ణ జంక్షన్‌కు, అక్కడ్నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, ఆ తర్వాత ఎల్వీ ప్రసాద్ సర్కిల్, టీవీ9 జంక్షన్, నాగార్జున సర్కిల్, బంజారాహిల్స్ తాజ్‌కృష్ణ మీదుగా ఖైరతాబాద్ జంక్షన్‌కు చేరుకుంటారు. అక్కడ్నుంచి హుస్సేన్‌సాగర్ రోడ్ నుంచి నేరుగా సెక్రటేరియట్‌లోకి వెళ్తుంది సీఎం కాన్వాయ్. అయితే, ప్రతి జంక్షన్‌లోనూ ఐదారు సెకన్లపాటు మాత్రమే ట్రాఫిక్‌ను ఆపుతున్నారు పోలీసులు. సీఎం కాన్వాయ్ ఒక జంక్షన్‌ను క్రాస్ చేయగానే నార్మల్ ట్రాఫిక్‌ను సెకన్ల వ్యవధిలోనే వదిలిపెడుతున్నారు.జూబ్లీహిల్స్ నుంచి గాంధీభవన్‌కు వెళ్లాలంటే? ఖైరతాబాద్ జంక్షన్ వరకూ ఇదే మార్గంలో సీఎం కాన్వాయ్ వెళ్తుంది. అక్కడ్నుంచి లడ్డికపూల్, అసెంబ్లీ మీదుగా నాంపల్లి, గాంధీభవన్‌కు చేరుకుంటుంది ముఖ్యమంత్రి కాన్వాయ్.. రేవంత్‌రెడ్డి కాన్వాయ్ వెళ్లే మార్గాల్లో పోలీసులు పక్కా వ్యూహంతో సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే కొత్త మూవింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీశైలంలో రద్దీ

కర్నూలు : శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం కావడంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి 5 గంటలు సమయం పడుతుందని ఆలయ అధికారులు అంటున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భారీగా భక్తుల రద్దీ పెరిగింది. ఈ రోజు సోమవారం కావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. క్షేత్రమంత భక్తజనంతో సందడి నెలకొంది. భక్తులు వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు.శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్టెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, మంచినీరు అందిస్తున్నారు.

ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు

విజయవాడ : దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఖరీదైన వైద్యం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'వైఎస్సార్ ఆరోగ్య శ్రీ' (పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే అవగాహన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పేద ప్రజలకు ఈ పథకం ఓ వరమని, అందుకే పరిమితి రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. 'వైద్యం కోసం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్య శ్రీ కిందకు వస్తుంది. ఆరోగ్య శ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచుతున్నాం. ఈ పథకం కింద చికిత్సలనూ పెంచాం. రాష్ట్రంలో 2,513 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలను అందిస్తున్నాం. ఏ పేదవాడు వైద్యం కోసం అప్పులు చేయకూడదనే ఈ పథకం అమలు చేస్తున్నాం.' అని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజనీ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులు : ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త ఫీచర్లతో ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీకి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. క్యూఆర్ కోడ్ తో కార్డులో లబ్ధిదారుని ఫోటో, ఇతర వివరాలు తెలుస్తాయని చెప్పారు. రాష్ట్రంలో 1.40 కోట్ల మంది ఆరోగ్య శ్రీ పరిధిలోకి వస్తారని, అందరికీ సేవల్ని విస్తరించాలన్న లక్ష్యంతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని అన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు అందించాలని, ఉచిత వైద్యంపై అవగాహన కల్పించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, పార్లమెంట్ స్థానానికి ఓ మెడికల్ కాలేజీ ఉండేలా ప్రణాళిక రచిస్తున్నట్లు వివరించారు.

ఆ 2 యాప్స్ తప్పనిసరిరాష్ట్రంలో ఎలాంటి పరిమితులు లేకుండా ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నామని, క్యాన్సర్ వంటి వ్యాధులకు సైతం ఈ పథకం వర్తింపచేశామని సీఎం జగన్ తెలిపారు. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు ఉచితంగా మందులు కూడా డోర్ డెలివరీ చేస్తామని తెలిపారు. 'రోగికి కావాల్సిన మందుల వివరాల్ని ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు సెంట్రల్ ఆఫీస్ కు పంపిస్తారు. పోస్టల్ శాఖ ద్వారా విలేజ్ క్లినిక్ కు ఆ మందులు పంపి రోగికి అందేలా చేస్తాం. జనవరి 1 నుంచి ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 ప్రారంభిస్తాం.' అని వెల్లడించారు. ప్రతి ఇంట్లో దిశ, ఆరోగ్య శ్రీ యాప్స్ ఉండేలా చూడాలని అధికార యంత్రాంగానికి నిర్దేశించారు. కొత్త కార్డుల్లో రోగికి సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని, క్యూ ఆర్ కోడ్ ద్వారా రోగి వివరాలన్నీ వైద్యులకు తెలుస్తాయని వెల్లడించారు. ఆరోగ్య శ్రీ సేవల గురించి తెలియని వారు ఎవరూ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ పథకం కోసం ఏటా రూ.4,100 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గన్నవరం డి ఎస్ పి జయసూర్య

హనుమాన్ జంక్షన్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎటువంటి ఉపేక్షించేది లేదని గన్నవరం డి ఎస్ పి జయసూర్య అన్నారు. సోమవారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రౌడీలను పోలీస్ స్టేషన్ ల వారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు పెరిగాయని అన్నారు. అలాగే నేరాల శాతం చాలా వరకు తగ్గిందని అన్నారు. రికావరి శాతం కూడా పెరిగిందని అన్నారు. రానున్న నాలుగు నెలల్లో పెండింగులో ఉన్నకేసులన్నీ పరిష్కారం చేయనున్నట్లు జయసూర్య తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన డి ఎస్ పి జయసూర్య ను జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి, సబ్ ఇన్స్పెక్టర్ అన్నాబత్తుల దుర్గ లక్ష్మి జనార్ధన్, ఎస్ ఐ 2 తాళం తిరుమలరావు పాల్గొన్నారు.

రైతులతో ఇరిగేషన్ అధికారులు

సాగునీరుపై చర్చలు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవతో..
- వైసీపీ నేత.కె. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో..
- కావలి కాలువకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల...

సంగం సంగం లోని స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆదేశాలతో కావలి కాలువ ఈ ఈ శ్రీనివాసులు, డి ఈ వెంకట రమణయ్య, మండల వైసీపీ నేత కే. రఘునాథ్ రెడ్డి, కావలి కాలువ రైతులతో సమావేశం సోమవారం నిర్వహించారు. వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో అధికారులు కావాలి కాలువకు సాగునీరు అందించే సాధ్యసాధ్యాలపై రైతుల నుండి పలు సలహాలు సూచనలు తీసుకున్నారు. తమ కావలి కాలువకి సాగునీరు విడుదల చేసే సమయం ఆలస్యం అయ్యే కొద్ది తమ నారుమడులు ఎండిపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతానికి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని రైతులు అధికారులకు విన్నవించారు. అధికారులు స్పందించి వెంటనే వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను చెప్పిన వెంటనే స్పందించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి రైతులకు సాగునీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి, వైసిపి నేత రఘునాథ్ రెడ్డికి రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి కాలువ ఏ ఈ రమణయ్య, రైతులు పెరుమళ్ళ రవీంద్రబాబు,తోకల మురళి,తోకల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- వైసీపీ ఓ దివాలా కోరు ప్రభుత్వం
- వచ్చేసాధారణ ఎన్నికల్లో రైతులందరూ జగన్ ని గద్దె దించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ

ఎమ్మిగనూరు కర్నూలు జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ విమర్శించారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 10వ జిల్లా మహాసభల సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్, షరాఫ్ బజార్, సోమేశ్వర సర్కిల్ , ట్యాంక్ బండ్, కూరగాయల మార్కెట్ మీదగా సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సర్కిల్ నందు బహిరంగ సభ రైతు సంఘం జిల్లా నాయకులు పంపన గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరై కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో దివాలా కోరు ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. కరువు కాటకాలతో వేలాది ఎకరాలు నష్టపోయి, రైతన్నలందరూ కష్టాలను ఎదుర్కొని,ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కనీసం స్పందించకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ కూడా ఇప్పటివరకు ఎలాంటి కరువు సహాయక చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారు అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి గారిని కనీసం అధికార పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలను కూడా కలవడానికి వీలు లేకుండా సీఎం ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజా ప్రతినిధులకే కలవరి ముఖ్యమంత్రి, ప్రజలకు ఏమి సేవ చేస్తారని, ఏ రకంగా పరిపాలన అందిస్తున్నాడో ఆలోచించాలని అన్నారు.

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కె.వి.వి.ప్రసాద్ లు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ ఈ జిల్లాలో ఇంతవరకు కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమని అన్నారు. కరువు కాటకాలతో కర్నూలు జిల్లా కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏమి పట్టనట్టు ఉండడం సమంజసం కాదని అన్నారు. రాయలసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కేంద్ర కరువు పరిశీలన బృందం ఈ ప్రాంతాల్లో పర్యటించి, రోజులు గడుస్తున్నప్పటికీ కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయో ఇప్పటివరకు వెల్లడించడం జరగలేదని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి రైతుల బాధలను పట్టించుకోని, కరువు సహాయక చర్యలు చేపట్టిరైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ బహిరంగ సభలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మీరెడ్డి,జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప, పట్టణ కార్యదర్శి రంగన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,రామకృష్ణారెడ్డి, అజయ్ బాబు, శ్రీరాములు,కారుమంచి విరుపాక్షి,రాజసాహెబ్, జిల్లా సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 23న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో

వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు

తిరుపతి : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 2.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారు. వేకువజామున 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు బంగారు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు తిరిగి సాయంత్రం 5 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.అదేవిధంగా డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 7.30 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు చక్రస్నానం నిర్వహించనున ఈ సందర్భంగా డిసెంబరు 23, 24వ తేదీల్లో ఆర్జిత కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పగబట్టిన దున్న పోతు ..

- పశువుల కాపరిని పొడిచి చంపిన దున్న..
- మరొక పశువుల కాపరిని వెంబడించిన వైనం..
- చెట్టెక్కి ప్రాణాలు కాపాడుకున్న కాపరి..

నిర్మల్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో పశువుల కాపరుల పై దున్న పోతు పగబట్టింది.. ఓ కాపరిని చంపగా మరో కాపరి ని చంపేందుకు ప్రయత్నం చేయడం గ్రామంలో కలకలం రేపుతోంది.. దున్నపోతును కొట్టాడన్న నెపంతో , పగబట్టి ఆ దున్నపోతు అదే గ్రామానికి చెందిన చామనపల్లి గంగన్న (60)ను, కసిగా పొడిచి చంపేసింది. అదే గ్రామానికి చెందిన సాకలి ముత్యం అనే వ్యక్తి పై దున్నపోతు దాడికి పాల్పడగా, ఆయన ప్రాణాలు రక్షించు కొనడం కొరకై చెట్టునెక్కగా చెట్టు చుట్టూ తిరుగుతూ, వెంబడించ సాగింది. ఈ వీడియో వైరల్ గా మారింది. గంగన్న కుటుంబ సభ్యులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.గేదెల సంతతి కొరకై పెంచుకున్న దున్నపోతు యమపాశంగా మారితే ఊరు వల్లకాడయ్యే అవకాశాలు ఉన్నాయని, వెంటనే పరిష్కారం ఆలోచించి, ఆ దున్నపోతును వేరే గ్రామానికి విక్రయించినట్లు సర్పంచ్ రవి తెలిపారు

ఏపీలో తెలంగాణ ఫలితాలే

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రిపీట్ అవుతాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. తెలంగాణతో పోల్చితే ఏపీలోనే అవినీతి అధికంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ ఓటమి తథ్యమన్నారు. అంతటితో ఆగకుండా ఏపీ ప్రభుత్వంపై, సీఎం జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధరణి వెబ్ సైట్ పేరుతో తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన మోసాల కంటే ఏపీలో జరిగిన తప్పులే ఎక్కువని ఆరోపించారు. తెలుగు ప్రజలు బీజేపీకి దూరంగా ఉంటున్నారని, కానీ జగన్ మాత్రం బీజేపీకి సహకారం అందించడం నిజం కాదా అని ప్రశ్నించారు. వచ్చే ఏడాది జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ఏపీ, తెలంగాణలో ఒక్కో స్థానంలో సీపీఐ పోటీ చేస్తుందన్నారు.వీలుచిక్కినప్పుడల్లా ఏపీ ప్రభుత్వంపై సీపీఐ అగ్రనేత నారాయణ విమర్శలు చేస్తున్నారు. సీఎం జగన్ కు కేసుల భయం పట్టుకుందని, అందుకే ఢిల్లీకి వెళ్తుంటారని పలుమార్లు ఆరోపించారు. జగన్ ఢిల్లీకి వెళ్లి కేంద్రం పెద్దలు ప్రధాని మోదీ, అమిత్ షా కాళ్లమీద పడుతున్నారని సైతం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే వైసీపీ ఇంఛార్జ్ లను మారుస్తున్నారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని సాధ్యమైనంతగా దోచేసి, ఇప్పుడు ఇంఛార్జ్ లను మార్చేస్తే మాత్రం ఫలితాలు మారిపోతాయా అని ప్రశ్నించారు. సొంత ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే ఇంచార్జ్ లను మార్చుతూ, ప్రజలకు జగన్ ఏం సంకేతాలు ఇస్తున్నాడని అడిగారు. రాష్ట్ర ప్రజలు సీఎం జగన్ పై ఆగ్రహంతో ఉన్నారని, వైసీపీపై ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు. కరువు మండలాలను ప్రకటించకుండా, రైతులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్ అంటూ ఎద్దేవా చేశారు.

ఇవాళ్టి నుంచి డాక్టర్ల సమ్మె

హైదరాబాద్ : తెలంగాణలో జూనియర్ డాక్టర్లు సమ్మెకు పిలుపునిచ్చారు. గత 3 నెలలుగా స్టైఫండ్ ఇవ్వకపోవడంతో మంగళవారం నుంచి విధులకు హాజరు కాబోమని ప్రకటించారు. ఈ మేరకు నిరవధిక సమ్మెకు ఉపక్రమిస్తున్నట్లు వైద్య విద్య డైరెక్టర్ కు నోటీసులిచ్చారు. హౌస్ సర్జన్లు, జూనియర్ వైద్యులు, ఎస్ఆర్ లు ఇలా దాదాపు 10 వేల మంది వైద్య విద్యార్థులున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇంటర్న్ షిప్ చేస్తున్న హౌస్ సర్జన్లు సుమారు 2,500 మంది, దాదాపు 4 వేల మంది పీజీ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు (జూనియర్ డాక్టర్లు), మరో 2 వేల మంది సీనియర్ రెసిడెంట్లు, 1,500 మంది వరకూ సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు ఉన్నారు. కాగా, హౌస్ సర్జన్లకు నెలకు రూ.26 వేలు, పీజీ స్పెషాలిటీ వారికి తొలి ఏడాది రూ.58 వేలు, రెండో ఏడాది రూ.61 వేలు, మూడో ఏడాది రూ.65 వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు రూ.92 వేల నుంచి రూ.లక్ష వరకూ ప్రభు?తవం స్టైఫండ్ రూపంలో చెల్లిస్తోంది. అయితే, గత 3 నెలలుగా స్టైఫండ్ బకాయిలు చెల్లించలేదని, దీని వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జూనియర్ వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు జూడాల సంఘం డీఎంఈ రమేశ్ రెడ్డి ప్రకటించారు. 'అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే పీజీ వైద్య విద్యార్థులకిచ్చే స్టైఫండ్ తక్కువగా ఉంది. 3, 4 నెలలకోసారి స్టైఫండ్ విడుదల చేస్తే అప్పుల భారాన్ని మోయలేకపోతున్నాం. పీజీ చేస్తున్న వారిలో అత్యధికులకు పెళ్లిళ్లయ్యాయి. ఇళ్లు, వాహన రుణ వాయిదాలు కట్టలేని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం నెలనెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.' అని జూడాల అధ్యక్షుడు కౌశిక్ కుమార్ తెలిపారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

కాగా, జూడాల సమ్మె నేపథ్యంలో వైద్య సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గాంధీ ఆస్పత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. అయితే, ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ లోనూ జూనియర్ వైద్యులపై జరిగిన దాడికి నిరసనగా జూడాలు ఆందోళన చేపట్టారు. విధులు బహిష్కరించి, దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న వైద్య విద్యార్థులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. రిమ్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కుమార్ కొందరి బయటి వ్యక్తులను తీసుకొచ్చి మెడికోలపై దాడికి పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో జూడాలు ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలిపారు. దీంతో ఉద్రిక్తత నెలకొనగా, కలెక్టర్ ఓ కమిటీ ఏర్పాటు చేశారు. రిమ్స్ యాజమాన్యం దాడికి పాల్పడిన ప్రొఫెసర్ ను టర్మినేట్ చేయగా, పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం కమిటీతో చర్చలు సఫలం కాగా ఈ నెల 16న జూడాలు సమ్మె విరమించారు

రెచ్చిపోయిన బిగ్ బాస్ విన్నర్ అభిమానులు

- పలు కేసులు నమోదు

హైదరాబాద్ : బిగ్ బాస్ 7 గ్రాండ్ ఫినాలే సందర్భంగా హైదరాబాద్ లోని కృష్ణానగర్ అన్నపూర్ణ స్టూడియో సమీపంలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సులపై కొందరు ఆకతాయిలు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జూబ్

తప్పుడు పత్రాలతో భూమి రిజిస్టర్

- జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పిర్యాదు..

నాగర్ కర్నూల్ : తప్పుడు పత్రాల తో భూమి రిజిస్టర్ చేసుకున్నరని బాధితుడు మండల సాయికుమార్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో పిర్యాదు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల పరిధిలోనిఅంబట్ పల్లి గ్రామానికీ చెందిన మండల సాయికుమార్ , శంకర య్య అనే రైతులు సోమవారం పిర్యాదు చేశారు. అక్రమంగా మాకు తెలియకుండా దొంగ తప్పుడు పత్రాల తో మా యెక్క భూమి 794 సర్వే,,సాయికుమార్ రైతు భూమిని, అదే గ్రామానికీ చెందిన బోజమ్మ పేరు పై అక్రమంగా రిజిష్టర్ చేశారు. అదే విధంగా 831 సర్వ్,, శంకరయ్య భూమి కూడా , పిట్టేల రవి పేరు పై రిజిస్టర్ చేసుకున్నారు.
794, 831, సర్వే, భూమి మొత్తం 4 ఏకరాలకు పైగా అక్రమంగా చేసుకున్నారని వారు పిర్యాదు లో పేర్కొన్నారు. అదే విధంగా లింగాల తహసిల్దార్ కార్యలయం లో సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలూ తిష్కున్నడిప్యూటీ తహశీల్దార్ ప్రమేయం ఉనదని రిజిష్టర్ చేసిన డాకమెంట్స్ ఇవ్వాలని సమాచార హక్కు చట్టం క్రింద ధరకాస్తు చేసినప్పటికీ ఇవ్వరలు ఇవ్వడం లేదని బాధిత రైతన్న లు ప్రజా క్రాంతి తో గొడువెళ్లబోసుకున్నారు.ఇట్టి విషయంపై విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని వారు కోరారు.

గిలక బావులు గుర్తున్నాయా ?

- గత చరిత్రకు తార్కాణం ఇవి

బద్వేలు గిలక బావులు గుర్తున్నాయా అంటే చాలావరకు అందరూ ప్రశ్నార్థకంగా చూస్తారు. ఇప్పటి తరానికి అసలు ఇవి ఏమాత్రం తెలియదనే చెప్పాలి గత చరిత్రకు గుర్తుగా నిలిచిన గిలక బావులు ఇప్పుడు భూతద్దం పెట్టి వెతికిన కనిపించవు గ్రామాల్లో అక్కడక్కడ ఇవి కనిపించిన వాడుకలో లేవని చెప్పాలి. నాలుగు దశాబ్దాల క్రితం వరకు ప్రజలు గిలక బావుల మీదే ఆధారపడి ఉండేవారు. బావులకు ఉన్న గిలక తాడు కట్టి దానికి బకెట్ వేసి నీటిని తోడుకునేవారు కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి సాంకేతికత పెరగడంతో అప్పట్లో బోరింగులు వచ్చాయి ఆ తర్వాత కొద్ది సంవత్సరాలకే ప్రతి వీధిలో కుళాయిలు ఏర్పాటు చేశారు తర్వాత మోటర్లు రావడంతో ప్రజలు వాటికి కనెక్షన్లు పెట్టుకొని నేరుగా ఇంటి లోపలికి నీళ్లు పట్టుకుంటున్నారు అప్పట్లో గిలక బావుల ద్వారా తెచ్చుకున్న నీటిని అన్ని అవసరాలకు ఉపయోగించుకునేవారు ఇప్పుడు ఆ పరిస్థితులు ఏమాత్రం లేవని చెప్పాలి మంచినీళ్లు కూడా కొనుక్కోవలసిన దుస్థితి ఇప్పటి తరానిది గతం తలుచుకొని నిట్టూర్పు విడవడమే ఇప్పటి తరానిదని చెప్పాలి

కంచరపాలెంలో గుప్త నిధుల వేట

విశాఖపట్నం విశాఖ కంచరపాలెంలో గుప్తనిధుల వేట కలకలం రేపాయి. తాటి చెట్ల పాలెం రైల్వే క్వార్టర్స్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు స్థానికులు గుర్తించారు. –రైల్వే ఉద్యోగి ఇంట్లో 20 అడుగుల గొయ్యి తొవ్వారు. –గుప్తనిధుల కోసమే తవ్వినట్లు స్థానికుల అనుమానం. –తవ్వకాలకోసం విజయవాడ నుండి భక్తులు వచ్చినట్లు ఆరోపించారు. విషయం బయటకు రావడంతో గేట్లకు తాళాలు వేసారు. ఇంటి యజమాని, భక్తులు దోష నివారణ కోసం పూజలు చేసామంటున్నారు. ఘటనపై కంచరపాలెం పోలీసులు స్పందించలేదు.

పెద్దపల్లిలో సైబర్ నేరగాళ్ల పంజా

పెద్దపల్లి సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. మామూలుగా బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేస్తే డబ్బులు కట్ అయినట్టు మెసేజ్ వస్తుంది. ఓ బాధితుడి అకౌంట్ నుండి 20వేల రూపాయలు మాయం కావడంతో ఈ విషయం బయటికి వచ్చింది.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మహేందర్ అనే యువరైతుకు సుల్తానాబాద్ ఎస్బిఐ బ్యాంకులో తన ఖాతాలో డబ్బులు ఎంత ఉన్నాయని బ్యాంకు అధికారులను తెలుసుకోగా, ఆ వ్యక్తి అకౌంట్లో నుండి రెండు రోజులలో 10,000 10,000 చొప్పున డబ్బులు కట్ అయినా కూడా మెసేజ్ రాలేదు. దీంతో బ్యాంక్ అధికారుల నుండి స్టేట్మెంట్ తీసుకోగా , అందులో డబ్బులు కట్ అయిన విషయాన్ని బ్యాంకు అధికారులను అడగగా తంబు ద్వారా డబ్బులు మీరే తీసుకున్నారని తెలిపినట్లు బాధితులు మహేందర్ వాపోయారు. గత వారం రోజుల నుండి పెద్దపల్లి జిల్లాలో పలువురి అకౌంట్లో డబ్బులు మాయమవుతున్నట్లు తెలిసిందని, ఇప్పటికైనా అధికారులు సైబర్ నేరాలను అరికట్టాలని అన్నారు. తనకు న్యాయం చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బాధితుడు మహేందర్ అధికారులను వేడుకున్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహనా కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు

జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో వికాస్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురించి జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 సంక్షేమ పథకాలు ఆయుష్మాన్ భారత్,పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన,దీన్ దయాల్ అంత్యోదయ యోజన,పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్ , పీఎం పోషన్ అభియాన్,. హర్ ఘర్ జల్ – జల్ జీవన్ మిషన్, గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ (రూఎంఓఎంఎం), జన్ ధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా పథకం, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం ప్రణామం, నానో ఎరువులు లాంటి అనేక సంక్షేమ పథకాల గురించి గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా ఏర్పాటుచేసిన మూడు ఎల్ఈడి స్క్రీన్ ల వాహనాలను ఈ రోజు టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామంలో, మహాముత్తారం, చిట్యాల గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ వాహనాలు ప్రతిరోజు ఉదయం ఒక గ్రామం సాయంత్రం మరొక గ్రామం చొప్పున రోజు రెండు గ్రామాలలో ప్రచారం కల్పిస్తూ జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ క. వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. తిరుపతి, జెడ్పి సిఈఓ విజయలక్ష్మి, డి.పి.ఓ ఆశలత, మున్సిపల్ కమిషనర్ అనిల్, డి. ఏ . ఓ. విజయ భాస్కర్, డి.హెచ్. ఓ. సంజీవరావు , ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంపై విష ప్రయోగం?

న్యూ ఢిల్లీ : ఇండియన్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంపై విష ప్రయోగం జరిగింది. దావూద్ ఇబ్రహీంకు ఎవరో విషమిచ్చి చంపేందుకు ప్రయత్నించినట్లు.. ప్రస్తుతం పాకిస్తాన్‌లోని కరాచీలో ఉన్న అతడు ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు ప్రముఖ ఆంగ్ల న్యూస్ వెబ్‌సైట్స్‌లో వార్తలు వస్తున్నాయి. అయితే అతడు ఏ హాస్పిటలో చికిత్స పొందుతున్నాడనే విషయం బయటకు రాలేదు. మరోవైపు దావుద్‌పై విష ప్రయోగం చేసింది ఎవరని అతని సిబ్బంది ముమ్మరంగా గాలిస్తుంది.దావుద్ ఇబ్రహీం ప్రస్తుతం పాకిస్తాన్‌లో నివసిస్తున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ పఠాన్ మహిళను రెండో పెళ్లి చేసుకున్న దావూద్ గత కొంతకాలంగా కరాచీలోనే నివసిస్తున్నాడు.1993 ముంబై పేలుళ్ల తర్వాత ఇండియా మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా దావూద్ ఇబ్రహీంపై ముద్ర పడింది. 2003లో అమెరికా కూడా అతన్ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించింది. గతేడాది తమ భూభాగంలోని 88 ఉగ్రవాద సంస్థలపై ఆంక్షలు విధించిన సందర్భంగా తొలిసారి దావూద్ తమ దగ్గరే ఉన్నాడని పాక్ అంగీకరించింది. అతన్ని తమకు అప్పగించాలని ఎన్నోసార్లు ఇండియా డిమాండ్ చేసినా పాక్ వినిపించుకోలేదు. ఇక అతడి కోసం ఇండియానే కాకుండా ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు వెదుకుతున్నాయి.

అనుమతి లేకుండా బోరు బావులు వేయరాదు

- రైతులకు వాల్టా చట్టం పై అవగాహన

- ప్యారా లీగల్ వాలంటర్ ఎం శ్రీనివాస్ యాదవ్

నాగర్ కర్నూల్ అనుమతి లేకుండా బోరు బావులు వేయరాదనీ ప్యారా లీగల్ వాలంటర్ ఎం శ్రీనివాస్ అన్నారు, సోమవారం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంలో రైతులకు వాల్టా చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు గురించి 2004 సంవత్సరాలకి ముందు ఉన్నటువంటి బోరు బావులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.2004 తర్వాత ఎవరైనా వ్యవసాయ భూమిలో బోర్ వెయ్యడానికి లేదా బావినీ తీయడానికి అనుమతుల కోసం మండల తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి ఇచ్చే ముందు భూగర్భ జలా శాఖ నుండి ఇక్కడ నీటి లభ్యత ఉంది అని సర్టిఫికెట్ జారీ చేయాలి. తర్వాత విద్యుత్తు కలెక్షన్ ఇవ్వడానికి వీలవుతుందని విద్యుత్ శాఖ వారి సర్టిఫికెట్ తప్పనిసరి ,ఇలా అనుమతి ఇచ్చిన తర్వాతనే బావికానీ, బోరు కానీ, వెయ్యాలి. అనుమతి లేకుండా వేసినట్లయితే దాన్ని శాశ్వతంగా మూసివేసి అధికారం తహసిల్దార్ కు కలదు. కావున ప్రతి రైతు కూడా చట్టం పై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వట్టేపు యాదగిరి, రెడ్ లక్ష్మయ్య, దస్తగిరి, కృష్ణాయ, బాను, రామస్వామి , శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

నేడు గోవా విముక్తి దినం

- పోర్చుగీసు పాలన నుండి గోవాను విముక్తి చేసిన భారత సాయుధ దళాలు

భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 19న గోవా విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటారు. 450 సంవత్సరాల పోర్చుగీసు పాలన తరువాత 1961లో గోవాను భారత సాయుధ దళాలు విముక్తి చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది.1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు గోవా ఇంకా పోర్చుగీసు పాలనలో నే ఉంది. పోర్చుగీసు వారు గోవా, ఇతర భారత భూభాగాలపై తమ పట్టును వదులుకోవడానికి నిరాకరించారు. పోర్చుగీసుతో అనేక విఫల చర్చలు మరియు దౌత్య ప్రయత్నాలు తరువాత, భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, సైనిక జోక్యం ఒక్కటే మార్గంగా నిర్ణయించారు.భారత నౌకాదళ సమాచారం ప్రకారం, భారత దళాలు స్వల్ప ప్రతిఘటనతో డిసెంబర్ 19న గోవా భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాయి మరియు పదవీచ్యుత గవర్నర్–జనరల్ మాన్యుయేల్ ఆంటోనియో వాసాలో ఇ సిల్వా ఈ ప్రాంతంలో పోర్చుగీసు పాలనను అంతమొందించడానికి లొంగుబాటు సర్టిఫికేట్ పై సంతకం చేశారు. దీంతో భారత్ పూర్తిగా పరాయి పాలన నుంచి విముక్తి పొందాడు. "గోవా, డామన్ మరియు దయ్యూ ప్రాంతాల విముక్తి కోసం భారత నౌకాదళం చేపట్టిన "ఆపరేషన్ విజయ్" లో 1961 డిసెంబర్ 19న తమ ప్రాణాలను త్యాగం చేసిన ఏడుగురు యువ నావికులు మరియు ఇతర సిబ్బంది జ్ఞాపకార్థం గోమంతక్ వద్ద భారత నౌకా నౌక గోమంతక్ వద్ద యుద్ధ స్మారకం నిర్మించబడింది".గోవా విమోచన దినోత్సవం సందర్భంగా గోవాలో ఘనంగా ఉత్సవాలు, ఉత్సవాలు గోవాలో ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి టార్చ్ లైట్ ఊరేగింపు ను వెలిగించారు, చివరికి ఆజాద్ మైదాన్ లో అందరూ సమావేశం అయ్యారు. గోవా ను స్వాధీనం చేసుకోవడంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పిస్తారు.

కళ్యాణ ఏర్పాట్లలో కనిపించని మామిడి తోరణాలు, అరటి చెట్లు

- ఇంద్రకీలాద్రిలో కాంట్రాక్టర్ నిర్వాకం

విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు శ్రీ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల దివ్య కళ్యాణం సందర్భంగా స్వామి వార్ల ఉత్సవ విగ్రహములు పల్లకిలో ఊరేగింపుగా మేళ తాళాలతో శ్రీ అమ్మవారి మహా మండపం ధర్మ పదం దగ్గర స్వామివారి కల్యాణ ఏర్పాట్లు జరగగా మామిడి తోరణాలు అరటి చెట్లు లేక మండపం వెలవెల పోయింది. ఇది గమనించిన అధికారులు కాంట్రాక్టర్ ను నిలదీయగా అప్పుడు తోరణాలు అరటి చెట్లు మండపం దగ్గర కు తెచ్చారు. మీడియా ప్రతినిధులు వీడియో తీయండంతో అధికారులు స్పందించారు. అప్పటికప్పుడు తోరణాలు అరటి దిమ్మలు హడావుడిగా కట్టారు.

ఆర్టీసీపై దాడిని ఒప్పుకోం

సజ్జనార్ బిగ్ బాస్ 7 ఫైనల్ అనంతరం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 7లో జరిగిన ఘర్షణపై టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్ స్పందించారు. ఈ ఘటనలో ఆర్టీసీ ఖీఅ బస్సుల అద్దాలు ధ్వంసమయ్యాయి. కేసు నమోదైంది. అభిమానం పేరుతో చేసే పిచ్చి చేష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదు. ప్రజలను క్షేమంగా గమ్యానికి చేర్చే ఆర్టీసీ పై దాడి అంటే సమాజంపై చేసినట్లే. ఇలాంటి వాటిని ఒప్పుకోం. ఆర్టీసీ బస్సులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది' అని హీరో నాగార్జున, 'స్టార్ మా'ను సజ్జనార్ ట్యాగ్ చేశారు.

సామాన్యుడిలా రక్తపరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే బోజ్జు పటేల్

ఉట్నూర్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ వైద్యులకు సూచించారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సామాన్యుడిలా రక్త పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. డయాలసిస్ కోసం వచ్చి రోగులకు ప్రతిరోజు బ్లడ్ బ్యాంకులో అన్ని రకాల బ్లడ్ అందుబాటులో ఉంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. 108 వాహనాలను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 22న ఎల్.బి.స్టేడియంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్న ప్రభుత్వం

- పాల్గొననున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 22న ప్రభుత్వం ఎల్.బి.స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలలో పాల్గొననున్నారని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కాంతి వెస్లీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ఆనవాయితిగా ప్రభుత్వం తరపున కార్పొరేషన్ ఈ వేడుకలను నిర్వహిస్తుంది. ఈ వేడుకలలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ, ధర్నా

జగిత్యాల : ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ సీపీఎం అధధ్వర్యలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచిమహిళలు జగిత్యాల కు పెద్ద ఎత్తున తరలివచ్చారు.
ఆధార్ కార్డులు, దరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నారు.కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్ రోడ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకువెళ్లిన మహి ళలు ధర్నా చేపట్టి ఆనంతరంఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు.మహిళలతో కలిసిసిపిఎం రాష్ట్ర , జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు.జగిత్యాల రూరల్ నర్సింగాపూర్గ్రామ శివారు లోని 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ఇండ్లు లేని నీరు పేదలు అట్టి భూమిలో 100 రోజుల నుండి గుడిసెలు వేసుకుని అక్కడే జీవనం సాగిస్తున్నారని సీపీఎం రాష్ట్ర నాయకులువెస్లీ, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన తెలిపారు. ,అక్కడే ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ ,చలికి వణుకుతూ బ్రతుకు తున్నారని, ప్రభుత్వం వెంటనే సర్వేలు చేసి ప్రతి ఒక్కరికీ 120గజాల చొప్పున ఇండ్ల పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని సులోచన ప్రభుత్వాన్ని కోరారు.గుడిసెలు వేసేందుకు ప్రోత్సహించిన7గురిపై కేసుజగిత్యాల రూరల్ మందళం నర్సింగపూర్ లో గల ప్రభుత్వభూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన 7 గురు సీపీఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.రమేష్, బాలకృష్ణ, తిరుపతి, సులోచన, శంకర్, అరుణ్,నాగరాజు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

- 10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం

- శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు

తిరుమల : వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారం 10 రోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యంకల్పిస్తామని, ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లపై వివిధ విభాగాధిపతుతోసమావేశం నిర్వహించారు.అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ డిసెంబరు 23న తెల్లవారుజామున 1.45 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించి, జనవరి ఒకటో తేదీ రాత్రి 12 గంటలకు మూసివేస్తామన్నారు.అదేవిధంగా ఇతర వివరాలను ఈవో తెలియజేశారు. తిరుమలలోని క్యూలైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండకుండా శ్రీవారి దర్శనం చేసుకోవడానికి వీలుగా డిసెంబరు 22వతేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని 9 కేంద్రాలలో 90 కౌంటర్ల ద్వారా కోటా పూర్తయ్యేంత వరకు మొత్తం 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తాం. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, భైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్పి హైస్కూల్లో ఉచితంగా సర్వదర్శన టోకెన్లుపొందవచ్చు.డిసెంబరు 22వ తేదీకి సంబంధించిన ఎస్ఎస్డి టోకెన్లు రద్దు చేయడమైనది. దర్శన టోకెన్లు గల భక్తులకు మాత్రమే తిరుమలలో గదులు కేటాయించడం జరుగుతుంది. తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో వలెనే ఈ సంవత్సరం కూడా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు, కుటుంబ సభ్యులకు పరిమిత సంఖ్యలో మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుంది. 10 రోజుల పాటు సిఫారసు లేఖలు స్వీకరించబడవు. వైకుంఠ ద్వార దర్శన ఫలితం 10 రోజులు పాటు ఉంటుంది. కావున విఐపిలు, ఇతర భక్తులు పది రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది.టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులను 24 గంటలు ముందు మాత్రమే తిరుమలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చు. కానీ దర్శనం ఉండదు. వారు తలనీలాలు సమర్పించి ఇతర సందర్శనీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చు.దర్శన టోకెన్లు పొందిన భక్తులు తమ టోకెన్లపై సూచించిన తేదీ, సమయానికే శ్రీవారి దర్శనానికి రావాలని విజ్ఞప్తి. దూరప్రాంతాల్లో ఉన్న భక్తులు టీటీడీ వెబ్‌సైట్, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా టోకెన్ల లభ్యత తెలుసుకున్న తరువాతే తిరుమల ప్రయాణం ఖరారు చేసుకోగలరు.

ప్రత్యేక కార్యక్రమాలు వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం. నాదనీరాజనం వేదికపై ఏకాదశి రోజున విష్ణుసహస్రనామ పారాయణం ఉంటుంది. అదేరోజు గీతాజయంతి రావడంతో భగవద్గీత అఖండపారాయణం కూడా నిర్వహిస్తాం.

పౌరాణిక వైశిష్ట్యం : పురాణాల ప్రకారం వైకుంఠ ద్వార దర్శనం విశిష్టత ఇలా ఉంది. దేవలోకంలో శ్రీమహావిష్ణువుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12 గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ 6 నెలలు దక్షిణాయణం. దేవలోకంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిష్ణువుదేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది దేవలోకంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది. ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ 10 రోజులలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యంకలుగుతుంది అనేది నమ్మకం. కాబట్టి వైకుంఠ ద్వార దర్శనం ఈ 10 రోజులలో ఏరోజు చేసుకున్నా అన్ని రోజులూ సమానమే. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శనానికి రావాల్సిందిగా విజ్ఞప్తి.

10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం : శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనం విశిష్టతను తెలియజేశారు. 10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం ఉంటుందనివెల్లడించారు.ఈ సమావేశంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్,సిఎఓ శేషశైలేంద్ర, ఎస్ఇ–2 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

సిరుల మాగాణి సింగరేణి

- బొగ్గు నుంచి బుగ్గ దాక

సింగరేణి.. నల్ల బంగారు గని.. తెలంగాణలో ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థ, అధిక లాభాలు గడిస్తున్న ఏకైక ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి. ప్రకృతికి విరుద్ధంగా, ప్రాణాలు ఫణంగా పెట్టి భూమి పొరలను చీల్చుకుంటూ నల్లబంగారం వెలికి తీస్తున్నారు నల్ల సూరీలు. తెలంగాణతోపాటు అనేక రాష్ట్రాలకు సింగరేణి నల్లబంగారమే వెలుగులు పంచుతోంది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో సంస్థ విస్తరించి ఉన్న సింగరేణి డిసెంబర్ 23న సింగరేణి 153వ ఆవిర్భావ దినోత్సవం. ఈ సందర్భంగా శతాబ్దంనరకు పైగా చరిత్ర గల సింగరేణి నాడు కఠిన పరిస్థితుల నుంచి నేడు యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వరకు, భూగర్భ గనుల నుంచి ఓపెన్ కాస్టుల దాకా ఎలా మారింది.. భూగర్భం నుంచి బొగ్గు మన ఇంటి కరెంటు బుగ్గలో వెలుగై ఎలా ప్రజ్వరిల్లుతుంది అనే వివరాలు తెలుసుకుందాం.

- బొగ్గుట్టటలో మొదలై..

బొగ్గుబాబుల ప్రస్థానం ఉమ్మడి ఖమ్మం జిల్లా బొగ్గుట్టలో మొదలైంది. నేడు ఎన్నో రాష్ట్రాలకు వెలుగులు అందిస్తున్న సంస్థ.. నాడు ఎన్నో కఠిన పరిస్థితులను, ప్రమాదాలను ఎదుర్కొంది. గతంలో భద్రాచలం పుణ్యాక్షేత్రానికి రవాణా సౌకర్యం లేకపోవడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి కాలి నడక, ఎడ్లబండ్ల మీద ప్రయాణం సాగించేవారు. అప్పుడు అంతా దట్టమైన అడవే. మార్గమధ్యంలో భక్త బృందాలు విశ్రాంతి తీసుకునేవారు. ఇల్లెందు అటవీ ప్రాంత సమీపంలో విశ్రాంతి తీసుకుంటూ, వంట చేసుకుంటున్న ఓ బృందానికి రాళ్లు మండుతూ కనిపించాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న సమీప క్రిస్టియన్ మిషనరీ బ్రిటీష్ అధికారులకు సమాచారం అందిం చింది. రంగంలో దిగిన నాటి బ్రిటీష్ ఇంజినీర్ విలియమ్స్ కింగ్ 1871లో బొగ్గ అన్వేషణ ప్రారంభించారు. 20 ఏళ్ల సుదీర్ఘ పరిశోధన అనంతరం 1889లో ఆయన కృషి ఫలించింది. తొలిసారిగా ఇల్లెందులో బొగ్గును బయటకు తీసి చరిత్ర సృష్టించారు. ఈ కారణంగా ఇల్లెందు(బొగ్గుట్ట)లో బొగ్గు తవ్వకాలు చేపట్టారు.

- దక్కన్ కంపెనీగా..

మొట్టమొదటగా దీనికి దక్కన్ కంపెనీగా పేరు నమోదు చేసి ఇంగ్లాండ్‌లో కేంద్ర కార్యాలయాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత 1921లో దక్కన్ కంపెనీ కేంద్ర కార్యాలయాన్ని మద్రాస్‌కు తరలించారు. దీనికే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా నామకరణం చేశారు.

- గోదావరి లోయలో అపార నిల్వలు..

ఇలా స్థాపించబడిన సింగరేణి కాలరీస్ కంపెనీ దినదినాభివృద్ధి చెందుతూ 1927 నాటికి ఆదిలాబాద్ జిల్లాకు విస్తరించింది. ఆదిలాబాద్ జిల్లాలోని తాండూరు వద్ద ప్రప్రథమంగా బొగ్గు త్రవ్వకం ప్రారంభమైంది. ఆ తర్వాత అపారమైన బొగ్గు నిల్వలు ఉన్న గోదావరి లోయ ప్రాంతాన్ని డాక్టర్ విలయమ్స్ కింగ్ ఒక పంటగా రూపొందించారు. సుమారు 350 కిలోమీటర్ల ప్రాంతం వరకు బొగ్గు నిల్వలు విస్తరించి ఉన్నట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలైన ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో బొగ్గు విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్ ఉభయగోదావరి జిల్లాలోనూ బొగ్గు వ్యాపించి ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీ జిల్లాలన్నింటితో కలిపి 4 వేల మిలియన్ టన్నులకు పైగా బొగ్గు నిల్వలు ఉన్నట్లు అం చనా వేశారు. సింగరేణి చేపట్టిన సర్వేలో 9300 మిలియన్ టన్నుల బొగ్గు ఉన్నట్లు గుర్తించారు. అయితే 153 ఏళ్లలో సింగరేణి వెలికి తీసిన బొగ్గు 2400 మిలియన్

టన్నులు మాత్రమే.

- నాడు కిరోసిన్ దీపాలే దిక్కు..

బొగ్గు గనులు ఆవిర్భవించిన తరువాత సుమారు 45 ఏళ్లపాటు బావుల్లో నీరు, గాలి, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు లేవు. చీకటి గుహల్లో ప్రాణానికి కనీస రక్షణ, భద్రత లేకుండా కార్మికులు పనిచేసేవారు. 1936లో కొత్తగూడెంలోని బర్టీఫిట్, అంగ్రూస్ నంబర్.1 ఇంక్లయిన్, అంగ్రూస్ నంబర్ 2 ఇంక్లయిన్ బావులలో బొగ్గు తవ్వకం ప్రారంభమైంది. అప్పుడు ఇల్లెందులో పనిచేసే కార్మికులందరినీ కాంట్రాక్టర్లతో సహా కొత్తగూడెం తరలించారు. నాడు కిరోసిన్‌తో వెలిగే దీపాలే కార్మికులకు దిక్కు. బావుల్లో విపరీతమైన పొగ, వేడి ఉండేవి. గాలి, వెలుతురు, నీరు మచ్చుకైన కానరాకపోయేవి. బావుల్లో ఊటల ద్వారా వచ్చే నీటిని కార్మికులు తాగేవారు. రక్షణ సదుపాయాలు అసలే ఉండేవి కావు. కార్మికుడు బావిలో పనిలో వెళ్తే తిరిగి బయటికి వచ్చేవరకు ఆ కుటుంబం బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఉండేది. చేసే పనికి భద్రత లేదన్న భయంతోపాటు కష్టానికి ఇచ్చే బేడాపావులా చాలీచాలక దుర్భర జీవితాన్ని గడిపేవారు. అప్పుడు దినసరి కూలీ బేడా, మూణాల, పావలా, అరణాలు ఉండేవి. కాంట్రాక్టర్ల దోపిడీ, దౌర్జన్యం నరకయాతనగా ఉండేది. కార్మికులు పారిపోకుండా రైల్వే స్టేషన్ల వద్ద కాంట్రాక్టర్లు కాపలా ఉండేవారు. ఎవరైనా పారిపోయేందుకు ప్రయత్నించినా, ఎదురు తిరిగినా చిత్రహింసలకు గురిచేసేవారు.

- నేడు కొలువు కోసం బారులు..

నాడు సింగరేణి ఉద్యోగం అంటే భయపడిన పరిస్థితుల నుంచి నేడు సింగరేణి కొలువు కోసం క్యూకట్టే పరిస్థితి ఏర్పడింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలు తగ్గుతూ వచ్చాయి. ప్రమాదాల నియంత్రణకు సంస్థ తీసుకుంటున్న చర్యలు ఫలించాయి. ఇక గతంలో తరచూ సమ్మెలతో కార్మికులకు వచ్చే వేతనాలు కూడా తక్కువగా ఉండేవి. నేడు సకల సౌకర్యాలతోపాటు కార్పొరేట్ స్థాయి వేతనాలు అందుతున్నాయి. ఇక బావుల్లో దిగేందుకు గతంలో నడిచి వెళ్లేవారు. నేడు మ్యాన్‌రైడింగ్ టెక్నాలజీ తీసుకొచ్చారు. నాడు మనుషులు తవ్వే బొగ్గును నేడు యంత్రాలే తవ్వుతున్నాయి. ఇలా ప్రతీ అంశంలోనూ సంస్థ విశేషమైన పురోగతి సాధించింది.

- ఇల్లెందులో పెనుప్రమాదం

ఇల్లెందు స్ట్రట్‌ఫిట్ గనిలో 1938, 12 మార్చిన మొహర్రం పండుగ రోజు గ్యాస్ ప్రమాదం సంభవించింది. ఆ సమయం లో ముగ్గురు తెల్లదొరలతో సహా వందలాది మంది కార్మికులు మరణించారు. ఈ కారణంగా 30కి పైగా బావులు నిలుపుదల చేశారు. ఉప్పాలాల్‌పాసీ అనే కార్మికుడి నేతృత్వంలో నాడు 8 రోజుల సమ్మె జరిగింది. ప్రతిఫలంగా వరంగల్ జిల్లా నుంచి ఉప్పాలాల్‌పాసీని బ్రిటీష్ అధికారులు, నిజాం నవాబ్ ప్రవేయంతో బహిష్కరించారు. ఈ ఘటనలు సింగరేణిలో మరిచిపోలేని సంఘటనలుగా గుర్తుండిపోయాయి. అప్పటి నుంచి ఇల్లెందు ఏరియాలో ప్రతీ శుక్రవారం కార్మికులకు సెలవు దినంగా ప్రకటిస్తూ వచ్చారు. ఇటీవలే దానిని ఆదివారానికి మార్చారు.

- వేతనాల పెరుగుదల

బేడా, మూణాల, పావలా,అరణాల కూలి జీవితంతో సింగరేణి కార్మికులు దుర్భర జీవితాన్ని గడిపేవారు. కార్మిక వర్గానికి కంపెనీ ద్వారా బియ్యం, గోధుమలు, జొన్నలు, పప్పుదినుసులు, తదితర నిత్యావసర వస్తువులను రేషన్‌గా ఇప్పించేవారు. 1946లో రేగా కమిటీ ద్వారా రోజుకు ఒక్క రూపాయి వేతనం పెరిగింది. 1949లో జాదవ్ కమిటీ ద్వారా రోజుకు రూ. 3 వేతనం పెరిగింది. 1956లో ముజుందార్ అవార్డు ద్వారా రోజుకు రూ. 5 కంపెనీ చెల్లించింది. 1959 లో లేబర్ అపీలియట్ ట్రిబ్యునల్ ద్వారా రోజుకు రూ.10లు వేతనం పెరిగింది. 1961లో దాస్ గుప్తా అవార్డు ద్వారా ఇండ్లు, కరంట్, నీటి సౌకర్యాలు, వెల్ఫేర్, క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి.

- నేడు తెలంగాణ తలమానికంగా..

ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తున్న సింగరేణి నేడు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మారింది. సింగరేణి చరిత్రలో మొదట 60 ఏండ్లు 60 మీటర్ల లోతు మేరకే బొగ్గు తవ్వకాలు జరిగాయి. ప్రస్తుతం 700 మీటర్ల లోతు నుంచి బొగ్గు వెలికి తీస్తున్నారు. బొగ్గు ఆధారంగా నడిచే విద్యుత్, సిమెంట్, ఎరువులు తదితర పరిశ్రమలు పుట్టుకొచ్చాయి. సాధారణ గ్రామాలుగా ఉన్న గోదావరిఖని, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లెందు, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ నేడు పారిశ్రామిక పట్టణాలుగా ఆవిర్భవించాయి. సింగరేణి బొగ్గు పక్క రాష్ట్రాలతో పాటు ప్రపంచం నలుమూలలకు ఎగుమతి చేయడం ద్వారా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నది.

- విద్యుత్ ఉత్పత్తిలో కీలకం..

సింగరేణి కార్మికులు ప్రకృతికి విరుద్ధగా శ్రమిస్తూ వెలికి తీస్తున్న బొగ్గు.. 80 శాతం విద్యుత్ సంస్థలకే సరఫరా అవుతోంది. తెలంగాణలోని ట్రాన్స్‌కో, జెన్‌కోతోపాటు పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యుత్ సంస్థలకు సింగరేణి బొగ్గు సరఫరా అవుతోంది. విద్యుత్ సంస్థల్లో బొగ్గును మండించి, నీటి ఆవిరిని ఉత్పత్తి చేసి దాని నుంచి కరెంటు పుట్టిస్తున్నారు.

ఇలా పుట్టిన కరెంటు పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేసి సంస్థలు, ఫ్యాక్టరీలు, ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. సింగరేణి కార్మికులు వెలికి తీసిన బొగ్గుతో ఇళ్లలో బుగ్గలు వెలుగుతుండడంతో బొగ్గును నల్ల బంగారంగా, సింగరేణి కార్మికులను నల్ల సూర్యులుగా పిలుస్తున్నారు.

కరాటే పోటీల పేరిట మోసం

హైదరాబాద్ కరాటే చాంపియన్ షిఫ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షాలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కరాటే మాస్టర్ పై బాధితులు సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైదాబాద్ లోని ఓ ప్రైవేటు స్కూల్లో కరాటే మాస్టర్గా రాజానాయక్ పనిచేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇసు న్నారు. సెప్టెంబర్లో ముంబాయిలో కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఉన్నాయని. మీ పిల్లలు అందులో పాల్గొంటే మంచి భవిష్యత్ ఉంటుందని నమ్మబలికాడు. అందుకు ఒకరికి రూ.22 వేలు ఖర్చు అవుతుందని చెప్పాడు. డబ్బులు లేకుంటే క్రెడిట్ కార్డు ఇస్తే షాపింగ్ చేసి అందులో వచ్చే బోనస్ డబ్బులు సరిపోతుందని తిరిగి వాడుకున్న బిల్లు చెల్లిస్తానని. చెప్పాడు. దీంతో పలువురు తల్లిదండ్రులు తమ క్రెడిట్ కార్డులు, మరికొందరు డబ్బులు చెల్లిం చారు. నెలలు గడుస్తున్నా క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించకపోవడంతో బాధితులు నిలదీశారు. దీంతో రాజునాయక్ తప్పించుకోని తిరుగుతుండటంతో సైదాబాద్ పోలీసులను ఆశ్రయిం చారు. వెంకట రమణ. రవికాంత్ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు

హస్తినాపురం డివిజన్ శ్రీరమణ కాలనీ వైన్ షాపు

కాలనీ వాసుల అందోళన

రంగారెడ్డి ఒకవైపు గుడి మరోవైపు మరోవైపు బడి ఉన్నకూడ లెక్కచేయకుండా వైన్స్ పర్మిషన్ ఇచ్చారు. ఇష్టానుసారంగా వైన్స్ ఏర్పాటుకు పర్మిషన్లు ఎక్సైజ్ అధికారులు ఇస్తున్నారని కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. హస్తినాపురం శ్రీరమణ కాలనీలో రాత్రికి రాత్రే వైన్స్ ఏర్పాటుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహిళలు వైన్స్ షాప్ ముందు ధర్నాకు దిగారు.ఒక పక్క గుడి మరోవైపు బడి ఉన్నకూడా ఎలా పర్మిషన్ ఇచ్చారని వైన్స్ షాపుకు గుడికి దాదాపు వంద మీటర్ల దూరం ఉండాలని నిబంధనలు ఉన్నకుడా వాటిని లెక్కచేయకుండా లంచాలు తీసుకుని అనుమతులు ఇచ్చారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు . రాబోవు రోజుల్లో తమ ఇల్లలోకి రావాలన్న పోవలన్న వైన్స్ షాపు దాటే వెళ్లాల్సి వస్తుంది. ప్రక్కన ప్రభుత్వ పాఠశాల ఉన్నా కూడా లెక్కచేయకుండా వైన్స్ ఏర్పాటు చేయడం గతనెల నందనవనంలో గంజాయిమత్తులో చిన్నారిని అత్యాచారంచేసిన ఘటన మరవకముందే ఇటువంటి షాపులు ఏర్పాటు చేసి మహిళలకు చిన్నారులకు భద్రత లేకుండా చేస్తున్నారని తక్షణమే ఇక్కడినుండి షాపు తీసివేయలని కాలనీవాసులు ధర్నాకు దిగారు

కారు బోల్తా.. ఆరుగురికి తీవ్ర గాయాలు

వికారాబాద్ వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఖానీజాపూర్ గేట్ సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో ఆరు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుండడంలో హైదరాబాద్ కు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు అంటున్నారు. వాహనంలో ప్రయాణిస్తున్న వాళ్లంతా యువకులే. షఫీ, నజీర్, సోహెబ్, దావూద్, ఆసిఫ్ నదీబ్ తదితరులు ఉన్నట్లు సమాచారం.

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్యచేసిన నరహంతకుడు..

నిజామాబాద్ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సంచలన ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దారుణ హత్యకు గురయ్యారు. వారం వ్యవధిలోనే ఒక్కొక్కరిని నిందితుడు హతమార్చారు. సదాశివ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. మాక్లుర్‌కు చెందిన ప్రసాద్ కుటుంబం గతంలో ఆ గ్రామాన్ని వదిలేసి మాచారెడ్డికి వెళ్ళిపోయి స్థిరపడింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రసాద్‌కు మాక్లుర్‌లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడు ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తీరా లోన్ రాకపోగా ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్‌ను ప్రసాద్ ఒత్తిడి చేశాడు. ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. పథకం ప్రకారం ప్రసాద్‌ను బయటకు తీసుకెళ్ళి నిజామాబాద్ ? కామారెడ్డి జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో హత్య చేశాడు. మరుసటి రోజు ప్రసాద్ ఇంటికి వెళ్ళి మీ భర్తను పోలీసులు అరెస్టు చేశారని నమ్మించి ఆమెను బయటకు తీసుకెళ్ళాడు. ఆమెను కూడా హతమార్చి బాసర నదిలో వదిలేశాడు. ఆ తర్వాత ప్రసాద్ పెద్ద సోదరిని హత్య చేశాడు. ఇద్దరు పిల్లలను సోన్ బ్రిడ్జి సమీపంలో.. ప్రసాద్ చిన్న సోదరిని మాచారెడ్డి సమీపంలో హత్య చేసినట్లు సమాచారం. మాక్లుర్‌కు చెందిన నిందితుడు ప్రశాంత్ వయసు 20 ఏళ్లు. మొదటి మూడు హత్యలు ఒక్కడే చేశాడని.. మిగిలిన మూడు హత్యల్లో మరో ముగ్గురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హత్య కాబడిన వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఎక్కడా అదృశ్య కేసు నమోదు కాలేదు. నమ్మిన స్నేహితుడే నర హంతకుడిగా మారి కుటుంబాన్ని అంతమొందించటం కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది.

బీఆర్ఎస్ వలె పీఆర్సీ ఇవ్వాలి

కోరుట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం వలెనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు,పెన్షనర్లకు 43 శాతం పీఆర్సీ ఇవ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కోరారు.సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పక్షోత్సావాలు(17 డిసెంబర్ 2023 నుండి 02 జనవరి 2024)సందర్భంగా డిమాండ్ల దినం నిర్వహించారు.ఈ సందర్భంగా శివానందం మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సమస్యల సాధనకు రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తమకు అన్ని విధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని,ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తమకు అండగా ఉంటామని నిన్న జరిగిన జాతీయ పెన్షనర్స్ దినోత్సవం లో తెలిపి నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. పెన్షనర్లకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందించాలని,ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ జమ చేయాలని,పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 12 ఏళ్లకు పెంచాలని,వైద్య ఖర్చుల బిల్లులు,పెన్షనర్స్ సంబంధించిన బిల్లులు సత్వరం విడుదల చేయాలని,జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని తమ అస్సోసియేషన్ ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి నల్లాల లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,రాములు,చిలుక గంగారాం, రాజయ్య,తుంబురు స్వామి, కోరుట్ల,మేడిపల్లి, కథలాపూర్,మండల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్వాడి పోరాటం ఆగదు

కౌతాళం కౌతాళం మండలంలో అంగన్వాడీల సమ్మె ఏడవ రోజుకు చేరినది. అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కక్ష సాధింపు ధోరణితో అంగన్వాడి సెంటర్ బీగాలు పగలగొట్టడం, పిల్లల బాధ్యత సచివాలయముకు అప్పగించడము, ఇది ఎక్కడ కూడా సక్సెస్ కాకపోవడం వల్ల, మరి ప్రభుత్వము మా పిల్లలను స్కూలుకు అప్పగించడం సరైన పద్ధతి కాదని ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎంఈఓ గారికి మా బాధను తెలియజేయడమైనది, అనంతరం తాసిల్దార్ ఆఫీస్ కు ర్యాలీగా బయలుదేరి ఆఫీస్ ముందు ధర్నా చేసి తాసిల్దార్ గారికి మెమోరండం ఇవ్వడం అయినది.

ఈరోజు స్పందన ఆఫీస్ దద్దరిలేటట్లు నినాదాలతో మారు మోగినది. ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ అంగన్వాడి ఉద్యోగస్తులకు సహకరించాలని కోరడమైనది.ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి ,రోజుమేరీ, కాసింబి, పుష్ప, దీప్తి, చామండి, విజయలక్ష్మి ,రాధా తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు రాష్ట్రపతి

మరోవైపు, బొల్లారం రాష్ట్రపతి నిలయానికి శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రావడంతో అక్కడి నివాసంలో దాదాపు అన్ని పనులను ఉన్నతాధికారులు పర్యవేక్షించి, పూర్తి చేశారు. ఈ క్రమంలో డిసెంబర్ 11 నుంచి 25 వరకు రాష్ట్రపతి నిలయం ప్రజల సందర్శనను రద్దు చేశారు. రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో బందోబస్తును కూడా భారీగా పెంచారు.రాష్ట్రపతి రాక నేపథ్యంలో పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బొల్లారం నిలయానికి వెళ్లే మార్గాల్లో రాష్ట్రపతి కాన్వాయ్‌కు సంబంధించి అధికారులు శనివారం రిహార్సల్ కూడా చేశారు. ఈ ఏర్పాట్లు మొత్తాన్ని సైబరాబాద్సీపీ ఏకే మహంతి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రపతి కాన్వాయ్వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న నివాసాలపై ఇప్పటికే పోలీసులు, ఇంటెలిజెన్స్సిబ్బంది పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేశారు.రాష్ట్రపతి విడిది కాలంలో లోతుకుంట నుంచి ఆంక్షలు అమలు చేయనున్నారు. సోమవారం సాయంత్రం హకీంపేట విమానాశ్రయం నుంచి వై జంక్షన్, బొల్లారం జంక్షన్, నేవీ జంక్షన్, యాప్రాల్రోడ్, బైసన్గేట్, లోతుకుంట జంక్షన్వైపు వచ్చే వాహనాలను దారి మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అందుకు వాహనదారులు అందరూ ట్రాఫిక్వారికి సహకరించాలని కోరారు. అందుకు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని వాహనదారులకు సూచించారు.

లోక్ సభ నుంచి మరో 33మంది ఎంపీల సస్పెన్షన్

చేపట్టి సోమవారం లోక్ సభ నుంచి సస్పెండైన విపక్ష ఎంపీల్లో కాంగ్రెస్ పక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, డీఎంకే ఎంపీలు టీఆర్ బాలు, దయానిధి మారన్, టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ సహా మొత్తం ముప్పై మూడు మంది ఉన్నారు. సోమవారం సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించినందుకు వీరిపై ఈ సెషన్ ముగిసేవరకూ సస్పెన్షన్ విధిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ కే జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలేఖ్ అనే ముగ్గురు ఎంపీలు స్పీకర్ పోడియంపైకి ఎక్కి నినాదాలు చేశారు. అనంతరం ఎంపీల సస్పెన్షన్ ను సభ ఆమోదించి నేటికి వాయిదా పడింది. గతవారం పార్లమెంట్ లోకి నలుగురి చొరబాటు తర్వాత లోక్ సభలో చెలరేగిన నిరసనల్లో 14 మంది విపక్ష ఎంపీలు సస్పెండ్ అయ్యారు. వీరిలో 9 మంది కాంగ్రెస్ ఎంపీలే ఉన్నారు. పార్లమెంట్ లో చొరబాటుకు సంబంధించి హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ వీరు నిరసనకు దిగడంతో స్పీకర్ వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. అనంతరం సోమవారం మరోసారి ఇవే ఘటనలు రిపీట్ కావడంతో మరో 33 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. దీంతో లోక్ సభ నుంచి సస్పెండైన విపక్ష ఎంపీల సంఖ్య 47కు చేరింది. రాజ్యసభ నుంచి గతవారం టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ సస్పెండ్ అయ్యారు.

రైతుబంధులో కీలక మార్పులు

ఎకరాలకు రైతు భరోసా ఆగిపోతుంది. ఎకరానికి రూ.15 వేల చొప్పున ఏడాదికి రూ.150 కోట్లు తగ్గుతుంది. కానీ ఇప్పటి వరకూ ఉన్న పెట్టుబడి సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచటంతో 50 శాతం ఆర్థిక భారం పెరుగుతుంది.

ఐదు ఎకరాలకు అమలు

ఒక లక్ష ఎకరాలకు మినహాయించి 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా పంపిణీ చేయాలంటే ఏడాదికి రూ.22,350 కోట్లు అవుతుంది. ఇప్పటివరకూ రైతుబంధు పథకానికి ఏడాదికి అవుతున్న ఖర్చు రూ.15 వేల కోట్లు. అంటే, ఇకపై రూ.7,350 కోట్ల మేర ఆర్థికభారం పెరిగే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ప్రతీ పేదవాడికి ఖరీదైన వైద్యం

నిర్మిస్తున్నామని, పార్లమెంట్ స్థానానికి ఓ మెడికల్ కాలేజీ ఉండేలా ప్రణాళిక రచిస్తున్నట్లు వివరించారు.

ఆ 2 యాప్స్ తప్పనిసరి

రాష్ట్రంలో ఎలాంటి పరిమితులు లేకుండా ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నామని, క్యాన్సర్ వంటి వ్యాధులకు సైతం ఈ పథకం వర్తింపచేశామని సీఎం జగన్ తెలిపారు. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు ఉచితంగా మందులు కూడా డోర్ డెలివరీ చేస్తామని తెలిపారు. 'రోగికి కావాల్సిన మందుల వివరాల్ని ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు సెంట్రల్ ఆఫీస్ కు పంపిస్తారు. పోస్టల్ శాఖ ద్వారా విలేజ్ క్లినిక్ కు ఆ మందులు పంపి రోగికి అందేలా చేస్తాం. జనవరి 1 నుంచి ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 ప్రారంభిస్తాం.' అని వెల్లడించారు. ప్రతి ఇంట్లో దిశ, ఆరోగ్య శ్రీ యాప్స్ ఉండేలా చూడాలని అధికార యంత్రాంగానికి నిర్దేశించారు. కొత్త కార్డుల్లో రోగికి సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని, క్యూ ఆర్ కోడ్ ద్వారా రోగి వివరాలన్నీ వైద్యులకు తెలుస్తాయని వెల్లడించారు. ఆరోగ్య శ్రీ సేవల గురించి తెలియని వారు ఎవరూ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ పథకం కోసం ఏటా రూ.4,100 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ నుంచే
సోనియా గాంధీ పోటీ

చేయనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తానికి సోనియా గాంధీ అయితే తెలంగాణ నుంచి పోటీ చేయడం ఖాయంగా తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం గాంధీ భవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. సోనియా గాంధీ.. తెలంగాణ నుంచి పోటీ చేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ తెలిపారు. గతంలో ఇందిరా గాంధీ మెదక్ స్థానం నుంచి పోటీ చేశారని ఆయన గుర్తుచేశారు. 'తెలంగాణ ఇచ్చిన తల్లిగా మీకు రుణపడి ఉంటాం' అని సోనియా గాంధీని ఉద్దేశించి ఈ సమావేశంలో నేతలందరూ పేర్కొన్నారు.అదేవిధంగా 6 గ్యారంటీలపై పీఏసీ (పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ) సమావేశంలో చర్చించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. మిగిలిన గ్యారెంటీలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తారని ఆయన వెల్లడించారు. గాంధీ భవన్‌లో సోమవారం (డిసెంబర్ 18) పీఏసీ సమావేశం అనంతరం మీడియాకు ఆయన వివరాలు వెల్లడించారు.

వీలైనంత త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

నామినేటెడ్ పోస్టుల భర్తీని వీలైనంత త్వరగా భర్తీ చేస్తానని ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తద్వారా మరి కొంత మంది సీనియర్ నేతలు, పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి న్యాయం చేస్తామని ఆయన చెప్పారు. డిసెంబర్ 28న నాగ్‌పూర్ (మహారాష్ట్ర)లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకు తెలంగాణ నుంచి 50 వేల మందిని తరలించాలని పీఏసీ సమావేశంలో నిర్ణయించారు.

పీఏసీ సమావేశంలో చేసిన 3 తీర్మానాలు

- కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా జాతీయ నేతలకు ధన్యవాదాలు
- సోనియా గాంధీ ఈసారి లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలి

పార్లమెంట్ ఎన్నికలపై చర్చ

ఇక పార్లమెంట్ ఎన్నికల పైనా ఈ సమావేశంలో కీలక చర్చ జరిగింది. పలు పార్లమెంట్ స్థానాలకు మంత్రులను ఇంఛార్జ్‌లుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ బాధ్యతలను చూడనున్నారు.

ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క – ఆదిలాబాద్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి – ఖమ్మం, ఉత్తమ్ కుమార్ రెడ్డి – నల్గొండ, పొన్నం ప్రభాకర్ – కరీంనగర్ పార్లమెంట్ స్థానాలను పర్యవేక్షించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభ్యులకు డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ఇరిగేషన్ శాఖలో జరిగిన అవకతవకలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. సాగునీటి ప్రాజెక్టులపై వేల కోట్లు ఖర్చు చేసినా ఎకరానికి నీళ్లు ఇవ్వలేదని ఈ సందర్భంగా ఉత్తమ్ అన్నారు. విద్యుత్, ఫైనాన్స్, సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతిపై ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

తెలంగాణలో పెరిగిన చలి

పొగ మంచు కురుస్తోంది. అటు ఏపీలో కూడా చలి తీవ్రత పెరుగుతోంది. రెండురోజులపాటు దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఏపీ కంటే తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పెరుగుతున్న చలి నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

మళ్లీ విజృంభణ తప్పదా.?

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రాష్ట్రాలను అప్రమత్తం చేస్తూ సోమవారం కీలక సూచనలు చేసింది. ఇన్ఫ్లూయెంజా వంటి అనారోగ్య కేసుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.'కోవిడ్ టెస్టులకు ఆర్టీపీసీఆర్ కిట్లను సిద్ధంగా ఉంచుకోవాలని, టెస్టుల సంఖ్యను పెంచాలని తెలిపింది. జిల్లాల్లోని కేసులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని, జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం నమూనాలను ఇన్సాకాగ్ ప్రయోగశాలలకు పంపాలని కోరింది. 'కోవిడ్-19 వైరస్ వ్యాప్తి చెందుతూనే ఉంది అంటువ్యాధి ప్రవర్తన భారత వాతావరణ పరిస్థితులు, ఇతర సాధారణ వ్యాధికారక వ్యాప్తిలో స్థిరపడుతుంది కాబట్టి, కరోనా పరిస్థితిపై జిల్లా స్థాయిల వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం' అని పేర్కొంటూ కేంద్ర ఆరోగ్య శాఖ లేఖ రాసింది.రాబోయే పండుగల సీజన్‌ను ఉటంకిస్తూ శ్వాసకోశ పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తి పెరిగే ప్రమాదాన్ని తగ్గించడానికి అవసరమైన ప్రజారోగ్య చర్యలు, ఇతర ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది అని కేంద్రం పేర్కొంది. అన్ని ఆరోగ్య సౌకర్యాలలో జిల్లాల వారీగా ఇన్ఫ్లూయెంజా వంటి అనారోగ్యం, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల కేసులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, వాటిని నివేదించాలని రాష్ట్రాలను కోరింది. 'అధిక సంఖ్యలో ఆర్టీపీసీఆర్ పరీక్షలను నిర్వహించాలి. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం నమూనాలను భారతీయ సార్స్ – కోవ్2 జెనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) ప్రయోగశాలలకు పంపాలి తద్వారా దేశంలో ఏవైనా కొత్త వేరియంట్లను సకాలంలో గుర్తించడానికి వీలు కల్పిస్తుంది' అని రాష్ట్రాలకు కేంద్రం చెప్పింది. అలాగే, సామాజిక ఆవగాహనను కలిగించడానికి రాష్ట్రాలు ప్రయత్నించాలని చెప్పింది. మరోవైపు, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల, జేఎన్.1 కోవిడ్ ఉప-వేరియంట్ నేపథ్యంలో వైరస్ అభివృద్ధి చెందుతోందని, మార్పులకు గురవుతోందని పేర్కొంది. బలమైన నిఘా, భాగస్వామ్యంతో వైరస్ నియంత్రణ కొనసాగాలని సభ్యదేశాలను కోరింది. అటు, గత నెలలో చైనా ఉత్తర ప్రాంతంలో అంతుచిక్కని కొత్తరకం న్యూమోనియా కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. పిల్లలు తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరినట్టు నివేదికలు వెలువడ్డాయి. అయితే, ఇది కొత్త రకం వైరస్ కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థకు చైనా తెలియజేసింది.

ముగిసిన యువగళం

గాజువాక వద్దకు చేరుకున్నారు. శివాజీనగర్ వద్ద యువగళం ముగింపు సందర్భంగా పైలాన్ ఆవిష్కరణ చేసారు. చిత్తూరు జిల్లా కుప్పంలో జనవరి 27న నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్లు యాత్ర చేపట్టాలనే ఉద్దేశంతో ఆయన యువగళం మొదలు పెట్టారు. అయితే మధ్యలో చంద్రబాబు అరెస్ట్ తో యువగళం యాత్రకు బ్రేక్ పడింది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఆయన కొన్నాళ్లు పార్టీ వ్యవహారాలు చూసుకున్నారు, ఢిల్లీలో ఉన్నారు. చంద్రబాబు బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత లోకేష్ తన యాత్రను తిరిగి మొదలు పెట్టారు. 226 రోజులు ఆయన యాత్ర చేసినట్టయింది. మొత్తం 97 నియోజకవర్గాల్లో యువగళం యాత్ర సాగింది. యాత్ర ముగింపు తర్వాత ఎల్లుండి విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో భారీ బహిరంగ సభ జరుగుతుంది. బహిరంగ సభకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రం నలుమూలలనుంచి టీడీపీ నేతల్ని తరలిస్తున్నారు. బస్సులు, ప్రత్యేక రైళ్లలో విజయనగరంకు టీడీపీ నేతలు వస్తున్నారు. ఎక్కడికక్కడ స్థానిక నేతలు జన సమీకరణతో బలప్రదర్శన చేపట్టాలనుకుంటున్నారు.

బిల్డప్ బాబాయ్ అంటూ నారా లోకేష్ ట్వీట్

యాత్ర చివరి రోజు కూడా సీఎం జగన్ పై ఓ రేంజ్ లో సెటైర్లు పేల్చారు నారా లోకేష్. బిల్డప్ బాబాయ్ ముందు రోడ్లు వెయ్యి అంటూ ట్వీట్ వేశారు. " బిల్డప్ బాబాయ్ కబుర్లొద్దు... ముందు రోడ్లు వెయ్యి జగన్!ఇది రాష్ట్రంలోని మారుమూల ఏజన్సీ ప్రాంతంలోని పాడుబడ్డ రహదారి కాదు. అక్షరాలా గ్రేటర్ విశాఖ పరిధిలో నిత్యం ట్రాఫిక్ తో రద్దీగా ఉండే స్టీల్ ప్లాంట్ సమీపంలోని గాజువాక కణితిరోడ్డు. ప్రజల నుంచి పన్నుమీద పన్నుతో కోట్లాదిరూపాయలు దోచుకుంటున్న సైకో ప్రభుత్వం విశాఖలాంటి మెట్రోపాలిటన్ నగరాల్లో రోడ్ల మరమ్మతులు కూడా చేయకుండా గాలికొదిలేసింది. విశాఖ మహానగర రోడ్లపై తట్టమట్టి పోయడం చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రాజధాని చేసేస్తానంటూ బిల్డప్ బాబాయ్ కబుర్లు చెబుతున్నాడు. 10 కి.మీ.ల దూరానికి హెలీకాప్టర్ లో వెళ్లే ఈ రిచెస్ట్ సిఎంకి నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తెలుస్తాయా? ఆలోచించండి విశాఖ ప్రజలారా.!" అని ట్వీట్ చేశారు లోకేష్.

దేశంలో భారీ పేలుళ్ల కుట్ర భగ్నం

సహకారంతో ఎన్ఐఏ ఈ సోదాలు జరిపింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన 8 మంది ఏజెంట్లను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. దేశ వ్యాప్తంగా భారీ పేలుళ్లకు కుట్ర చేసి పేలుడు పదార్థాలను సిద్ధం చేస్తున్నారు.

మినాజ్ నేతృత్వంలో వీరంతా పని చేస్తున్నారు. పేలుడు పదార్థాలకు ఉపయోగించే ముడి సరకులైన సల్ఫర్, పొటాషియం నైట్రేట్, బొగ్గు, గన్‌పౌడర్, చక్కెర, ఇథనాల్, పదునైన ఆయుధాలను నిందితుల వద్ద నుంచి ఎన్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదు, నేరారోపణ పత్రాలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను కూడా నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. బాంబు పేలుళ్లకు పాల్పడేందుకు ఐఈడీల తయారీకి ఈ సామగ్రిని ఉగ్ర ముఠా సభ్యులు ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వీరంతా ఉగ్ర సంస్థల నేతలతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. అంతేగాక, కాలేజీ విద్యార్థులను ఈ ఉగ్ర దాడులకు ఉపయోగించుకునేందుకు ప్రణాళికలు వేసినట్లు దర్యాప్తులో తేలడం గమనార్హం. ఈ క్రమంలో కేసులు నమోదు చేసిన అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రేవంత్‌కు
బండి సంజయ్ లేఖ

పాలన కొనసాగించాలని అన్నారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ.5.04 లక్షల చెల్లించాలని కోరారు. నీలోజిపల్లి నుంచి నందిగామ అగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌తో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీని ఏర్పాటు చేయాలని లేఖలో ప్రస్తావించారు. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న రాజ్యసభ సభ్యుడు సంతోశ్ సహా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌ను కోరారు బండి సంజయ్.

లేఖలో ఏం కోరారంటే..

లక్షలాది ఎకరాలకు సాగు నీటితోపాటు తాగునీటి అవసరాలను తీరుస్తుందనే భావనతో ప్రాజెక్టు ముంపు పరిధిలోని 12 గ్రామాల ప్రజలు ఇండ్లు, భూములు త్యాగం చేశారు. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 12 వేల 500 మంది బాధితులున్నారు. వీరికి సహాయ పునరావాస ప్యాకేజీ కింద 2005-06లో నాటి ప్రభుత్వం చేపట్టిన జీవో నెం.69 ప్రకారం ఐఏవై కింద ఇండ్లు మంజూరు చేసింది. ముంపు పరిహారం చెల్లిస్తామని పేర్కొంది. వీటి అమలులో తీవ్రమైన జాప్యం జరిగింది. 2018 జూన్ 15న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ ప్రాంతానికి వచ్చి మిడ్ మానేరు బాధితులకు ఐఏవై ఇండ్లకు బదులుగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మిస్తామని, అందులో భాగంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. 12 గ్రామాల రైతులంతా సాగు భూమిని కోల్పోయిన నేపథ్యంలో నీలోజిపల్లి నుండి నందిగామ, అగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ను, స్కిల్ డెవలెప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా వారిలో నైపుణ్యత పెంచి స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. అట్లాగే 2009 కొత్త గెజిట్ ప్రకారం తేది 01-01-2015 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ముంపు పరిహారం, పట్టా ఇస్తానన్నరు.

నేటికి ఒక్క అడుగు ముందుకు పడలేదు. రెండేళ్ల క్రితం మిడ్ మానేరు ముంపు బాధితుల కోసం కొదురుపాకలో నిర్వహించిన అఖిలపక్ష 'మహాధర్నా'లో మీరు, మీతోపాటు నేను హాజరై ముంపు బాధితులకు సంఘీభావం తెలిపాం. నాటి ధర్నాలో మిడ్ మానేరు బాధితుల సమస్యలను పరిష్కరించేదాకా వారి పక్షాన పోరాటం చేస్తామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని మీరు హామీ ఇచ్చారు. అదే సమయంలో ముంపు పరిహారం చెల్లింపు విషయంలో అర్హత లేకపోయినా రాజ్యసభ సభ్యుడు శ్రీ సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులతోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బంధువులకు సైతం ప్యాకేజీ కింద పరిహారం చెల్లించారని, అధికారంలోకి వచ్చాక వీరిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఇటీవల మీరు అసెంబ్లీలోనూ ముంపు బాధితులకు న్యాయం చేస్తానని ప్రకటించడం సంతోషదాయకం. ఈ సందర్భంగా ఇక్కడి పార్లమెంట్ సభ్యుడిగా మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రత్యేకంగా అభినందిస్తూనే మరోసారి ఈ విషయాన్ని మీ ముందు ఉంచుతున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో బండి సంజయ్ రాసుకొచ్చారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

కర్నూలు అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమ ఇసుక తవ్వకాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో యదేచ్ఛగా నిర్వహిస్తున్న అధికారులు నియంత్రించడంలో మాత్రం ఘోరంగా విఫలమై పోయారని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పేర్కొన్నారు, సోమవారం రోజు గొనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి హంద్రీ పరివాహక ప్రాంతంలో అడ్డగోలుగా భూములను త్రవ్వి ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు, అనంతరం వారు మాట్లాడుతూ పేద వారికి ఇంటి నిర్మాణపు అవసరాలకు వేల రూపాయలు ఖర్చు పెట్టిన సమయానికి అందని ఇసుక అధికార పార్టీ నాయకులకు మాత్రం స్టాక్ పాయింట్లు పెట్టుకొనెంత దొరకడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు, అడ్డగోలుగా హంద్రీ పరిసర ప్రాంతలైన గంజహల్లి, హెచ్ కైరవాడి, అగ్రహారం, గ్రామాల్లో రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు మాత్రం ఘోరంగా విఫలమై పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు, హంద్రీ ప్రాంతంలో ఇసుక రవాణా చేసేందుకు ప్రభుత్వ అనుమతి ప్రకారం రిచ్ ఏర్పాటు చేయలేదు కానీ అధికార పార్టీ నాయకులకు మాత్రం రిచ్ అడ్డాగా మారి పోయిందన్నారు, ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అడ్డుకట్ట వేయకపోతే జనసేన పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, కర్ణం రవి, ఎల్లప్ప, ఖాసిం సాహెబ్, మాలిక్, దూద్ పీర, నరసింహులు, భాస్కర్, మునిస్వామి, సుభాన్, వినోద్, మాబాష, మల్లి, వెంకటేష్, మునాఫ్, ఆదమ్, ఇబ్రహీం, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణంలో అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎర్రన్న, జిల్లా ఉపాధ్యక్షులు జి సామేలు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి రవికుమార్, ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఏ నాగరాజు, ఎమ్మిగనూరు నియోజకవర్గం నాయకులు బంగారప్ప, నాగన్న లు డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మె సోమవారం కు ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొని అంగన్వాడి వర్కర్లకు మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అంగన్వాడీ వర్కర్లకు వెంటనే నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, ఈఎస్ఐ మరియు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ,నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని, రాజకీయ వేధింపులను ఆపాలని, అంగన్వాడీ సెంటర్లను గ్రామ సచివాలయం పరిధిలోకి లేకుండా చేయాలని ,గత ఏడు రోజులుగా అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెను ప్రభుత్వం వెంటనే విరిమింపజేసి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వానికి అంగన్వాడి వర్కర్లు గట్టి గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని భోజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా బీఎస్పీ పార్లమెంటు సభ్యుల సహకారంతో పార్లమెంటులో గళం విప్పి అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే విధంగా పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సి గోవిందు బి రాముడు మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు గోవర్ధనమ్మ, నాగేశ్వరమ్మ, నాగ శిరోమణి మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్వాడి వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్ తోనే సాధ్యం..

- నూరుశాతం హామీలు అమలు చేసింది వైసీపీ ప్రభుత్వమే..
- 2024 లో మరొక్కసారి వైసీపీ ప్రభుత్వం వస్తుంది..
- మండల వైసీపీ సీనియర్ నాయకులు.కే రఘునాథ్ రెడ్డి..

బుచ్చిరెడ్డిపాలెం అన్ని రంగాలలో రాష్ట్రాభివృద్ధి కేవలం వైఎస్ జగన్ తోనే సాధ్యం అని, టీడీపీ చెప్పే తప్పుడు హామీలను ఎవ్వరూ నమ్మవద్దు అని మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ రెడ్డి. పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన రోజు నుంచి ఇప్పటి వరకూ సంక్షేమం ఉరకలు వేస్తోంది అని, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా పార్టీలకు అతీతంగా నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే చెల్లుతుంది అని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రజలకు అరు వందల హామీలను ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయక మేనిఫెస్టో నే తొలగించడం జరిగిందని, మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూసింది అని తెలిపారు. మైనారిటీలకు పూర్తి స

నల్గొండ ప్రజలు ఎప్పుడైనా
నా వద్దకు రావొచ్చు
- నల్గొండ ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి ఆహ్వానం

నల్గొండ (ప్రశ్న న్యూస్) మీరు ఎప్పుడైనా మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన 4వ నెంబర్ క్వార్టర్‌కి సచివాలయంలోని 5వ ఫ్లోర్‌లోని తన కార్యాలయానికి రావొచ్చునని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. సోమవారం ఆయన నల్గొండలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారి ‘ట్‌లో 5వ ఫ్లోర్‌లోని నా ఆఫీస్‌కు రావొచ్చు’ అని మాటిచ్చారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. జిల్లాలో ప్రతీ సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. బెల్ట్ షాపులను మూయిస్తామని గంజాయి గ్యాంగుల ఆట కట్టిస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల చివరలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. నల్గొండలో ప్రతిరోడ్డునూ అద్భుతంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట తప్ప ఎక్కడా అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు, ప్రాంతాలకూ న్యాయం చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఇప్పుడు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకోవచ్చునని చెప్పారు. పదేళ్ల నియంత పాలన పోయి ఇప్పుడు నిజమైన ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఆడబిడ్డలంతా ఎంతో సంతోషంగా బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున ఐడీవోసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలు తెలుసుకొని సాధ్యాసాధ్యాల మేరకు అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజావాణి కి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో 17 అర్జీలు పలు సమస్యలపై రావడం జరిగిందని, భూ సమస్యలు, ప్రభుత్వ పనులు, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ నెల 21 న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించనున్న సమావేశ మునకు సంబంధించిన విషయాలపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకు వివిధ పద్దుల క్రింద మంజూరు అయిన పనులు, కావలసిన నిధులు, పనుల పురోగతీ వంటి వివరాలను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ధరణీ, ప్రభుత్వ భూములు, కౌలు రైతులు, పరిపాలన అంశాల వివరాలు కూడా సమర్పించాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వసతి సౌకర్యాలు, రబీ, యాసంగి పంటలకు సాగునీరు, మహాలక్ష్మి పథకం అమలు, వంటి వివరాలను సంక్షిప్తంగా సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, మధు, ఎస్.డి.సి. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం
- ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ

జగిత్యాల : పర్యావరణానికి, జీవకోటి మనగడకు ముప్పుగా పరిణామించిన ప్లాస్టిక్ భూతాన్ని తుద ముట్టించాలని ప్లాస్టిక్ రహిత పర్యావరణం లోకి మరెందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృషి చేయాలని జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి. చంద్రకళ కోరారు.పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు , ఉపాధ్యాయులకు జనపనార సంచులను పంపిణీ చేశారు .
ఈ కార్యక్రమంలో ఎన్జీసీ ఇంచార్జీ ఆనంద్ రావు, ఉపాధ్యాయులు దేవయ్య, సూర్య ప్రకాష్ , రజిత, పద్మ, విద్య, శ్రీనివాస్, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం 2 లలో గడప గడప
కార్యక్రమంలో పాల్గొన్న జయమ్మ

కౌతాళం కుటుంబ సభ్యులకు అండగా తోడుగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని బీదవారికి ప్రతి ఒక్కరికి తోడుగా ఉన్నారని ప్రజల కోసం ఆరాటపడి వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే సతీమణి జయమ్మ పేర్కొన్నారు. సోమవారం కౌతాళం గ్రామంలో సచివాలయం 2 లో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. గడప గడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి అర్హులైన వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఏదైనా సమస్యలు ఉంటే మండల నాయకులు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా వాటి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రహ్లాద చారి ,సర్పంచ్ పాల్ దినకర్, ఎంపీడీవో సుబ్బరాజు పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ ఎంపిపి బుజ్జి స్వామి, మాజీ ఎంపిటిసి చౌదరి, బసవ,గురూ రెడ్డి, సుబ్బరాజు, మాజీ, సర్పంచ్ అవతార్, సమద్ ,తిక్కయ్య ,తదితరులు గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనారోగ్యాలకు అన్నిటికీ కారణం ఆహార లోపం
- ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మాణానికై కృషి చేద్దాం!!!
- రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్

హైదరాబాద్ : అనారోగ్యాలకు అన్నిటికీ కారణం ఆహార లోపమని,ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మాణానికై కృషి చేద్దామని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపు నిచారు. నేడు ప్రతి ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు వీటి అన్నిటికీ కారణం ఆహార లోపం మంచి ఆహారం తినక అందరూ వ్యాధుల పాలవుతున్నారు గో ఆధారిత వ్యవసాయం సేంద్రియ పద్ధతిలో రైతులు చేస్తే ఆ పంటలు తిన్న సమాజము ఆరోగ్యవంతులవుతారు ఆహారముతోనే ఆరోగ్యముంటుంది సమాజం మంచి గా ఆరోగ్యకరంగా ఉండాలంటే రైతు మీదనే ఆధారపడి ఉందన్నారు. రైతు కూడా రసాయనికేరులు వాడకుండా గో ఆధార్ తో వ్యవసాయం చేస్తే ఆవు సుఖపడుతుంది ఆవు ద్వారా భూమి కూడా సారవంతమై జీవం పొంది మంచి పంటలు పండుతాయి అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పేర్కొన్నారు ఇప్పుడైనా ఇప్పుడైనా ప్రతి ఒక్కరూ రైతు పైన వ్యవసాయంపై దృష్టి పెట్టి రైతుతో లాభదాయకమైన ఆరోగ్యకరమైన పంటలు పండించి పేదరిక నిర్మూలన చేయాలని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ పిలుపునిచ్చారు

ప్రజా ఆస్తులు కాపాడాలని ప్రజావాణిలో బీజేపీ ఫిర్యాదు

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సంక్షేమం కోసం కేటాయించాల్సిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ సోమవారం నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చెరువునాల, ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ఆకృతి నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని, సర్వేనెంబర్ 233/1 మున్సిపల్ కార్యాలయం నిర్మించాలని, బాచుపల్లికి మంజూరైన 33/11కేవీ సబ్ స్టేషన్‌కు రెండు వేల గజాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ఏడీఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్‌కి ప్రజావాణిలో కోరినట్లు తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత రెండు నెలలు ఎన్నికల సమయంలో దాదాపు 11 సర్వే నెంబర్ నందు ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై తక్షణమే పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారులు కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని, ప్రజా అవసరాలకు వినియోగించాలని, అదేవిధంగా జీవో నెంబర్ 59 ద్వారా ప్రభుత్వ భూములు కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణాలు చేసి తప్పుడు పత్రాలతో అప్లై చేసుకున్న వారిపై పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విఎన్ఆర్ కళాశాల సమీపంలో ఉన్న రెండు ఎకరాల పార్క్ స్థలాన్ని అక్రమ పద్ధతిలో స్వాధీనం చేసుకున్న వారిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని, అదేవిధంగా నిజాంపేట్ గోకరాజు కాలేజీ రోడ్‌లో కలెక్టర్ కేటాయించిన విధంగా 233/1 మున్సిపల్ కార్యాలయం నిర్మించాలని, బాచుపల్లిలో సబ్‌స్టేషన్ మంజూరై సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే సబ్‌స్టేషన్‌కు 2000 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రగతినగర్‌కు మరొక సబ్ స్టేషన్(33/11కేవీ), నిజాంపేట్ కార్పొరేషన్‌కు ఏడీఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి కార్పోరేషన్‌లో ఇన్ని జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఇప్పటికైనా అన్ని గమనించాలని, ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజల పక్షాన నిలబడతామని, ప్రజా సంపదను కాపాడుతామని, ప్రజల మౌలిక వసతుల కోసం పోరాడుతామని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో డ్రగ్స్ ముఠాను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. నూతన సంవత్సర వేడుకల కోసం డ్రగ్స్ కొనుగోలు చేసేందుకు ప్లాన్ చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ముఠా రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్మాలని చూస్తున్నట్లు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఇద్దరు నిందితులు శశిపాల్ బిష్ణోయ్, మదన్ లాల్ బిష్ణోయ్ లను అరెస్ట్ చేశామని, ఓపియం డ్రగ్ 3.4 కేజీలు, 45 గ్రాముల పాపి స్ట్రాప్ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, రూ.2.8 లక్షల నగదు సీజ్ చేశామని చెప్పారు. శశిపాల్ గతంలోనూ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యాడని, బస్ ద్వారా డ్రగ్స్ హైదరాబాద్ కు తెస్తున్నారని పేర్కొన్నారు. సీఎం ఆదేశాలతో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, మత్తు పదార్థాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కొత్త సంవత్సర వేడుకల క్రమంలో పబ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.

- ఎస్సార్ నగర్ లోనూ

ఎస్సార్ నగర్ లోని ఓ సర్వీస్ అపార్ట్మెంట్ లోనూ నార్కోటిక్ బ్యూరో అధికారులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. కొందరు యువకులు బర్త్ డే పార్టీ కోసం గోవా నుంచి ఎక్స్టెన్సీ పిల్స్ తీసుకొచ్చి పట్టుబడ్డారని అధికారులు తెలిపారు. వీరంతా నెల్లూరు జిల్లాకు చెందిన వారేనని, వీరిలో 12 మంది ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు ఉన్నట్లు చెప్పారు. ప్రేమ్ చంద్ అనే వ్యక్తి బర్త్ డే కోసం సంపత్ అనే వ్యక్తి గోవా నుంచి డ్రగ్స్ తెప్పించాడని, 30 మంది కోసం ప్రేమ్ చంద్ డ్రగ్స్ పార్టీని ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు.

- నిరంతర నిఘా

అటు, డ్రగ్స్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. రాష్ట్రంలో డ్రగ్స్ పూర్తిగా నిర్మూలించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి ఎక్సైజ్, నార్కోటిక్ అధికారులతో తాజాగా సమావేశం నిర్వహించారు. నార్కోటిక్ టీంను అక్టోపస్ గ్రేహౌండ్స్ లా బలోపేతం చేస్తామని, డ్రగ్స్ పూర్తిగా నిర్మూలించి తెలంగాణ పోలీస్ దేశానికే రోల్ మోడల్ గా నిలవాలని ఆయన చెప్పారు.

- పబ్స్, బార్లపై ప్రత్యేక నిఘా

డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా పోలీసులు పబ్స్, బార్లపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఇటీవల, హైదరాబాద్ లోని పబ్బుల్లో వెస్ట్ జోన్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తొలిసారిగా తనిఖీల్లో స్నిఫర్ డాగ్స్ వినియోగించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కడా మత్తు పదార్థాల వినియోగం లేకుండా పటిష్ట నిఘా ఉంచుతున్నారు.

పబ్స్, బార్లలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని యజమానులను హెచ్చరిస్తున్నారు. గతంలో డ్రగ్స్ కేసులతో సంబంధం ఉన్న పబ్స్ పై నిఘా తీవ్రం చేశారు. కేవలం పబ్స్, బార్లలోనే కాకుండా సిటీకి దూరంగా ఉండే ఫాం హౌస్ లపైనా ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

1000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్

- ఓఆర్ఆర్ బయట ఇండస్ట్రియల్ కారిడార్ - జీడిమెట్ల, నాచారం, కాటేదాన్‌కు ప్రత్యామ్నాయం
- కాలుష్య రహితంగా, రైతులకు ఇబ్బంది లేకుండా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూములు సేకరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సాగుకు ఉపయోగపడని 1000 ఎకరాల భూమిని సేకరించాలని సూచించారు. నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ పారిశ్రామికవాడలకు ప్రత్యామ్నాయాలను సూచించాలని పేర్కొన్నారు. కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే పరిశ్రమల కోసం కేటాయించి ఖాళీగా ఉన్న భూముల వివరాలు ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాలానగర్‌లోని ఐడీపీఎల్ భూముల పరిస్థితి పైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాల్లో నూతన ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటుకు కూడా భూములు సేకరించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధిపై సెక్రటేరియట్‌లో సోమవారం (డిసెంబర్ 18) ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఇండస్ట్రియల్ కారిడార్‌పై సీఎం రేవంత్ ఆదేశాలు

? ఓఆర్ఆర్‌కు బయట, రీజినల్ రింగ్ రోడ్డుకు లోపల 500 నుంచి 1000 ఎకరాల భూములను గుర్తించి సేకరించాలి.
? ఆ భూములు విమానాశ్రయానికి, జాతీయ, రాష్ట్ర రహదారులకు 50 నుంచి 100 కి.మీ. దూరం లోపే ఉండాలి.
? పరిశ్రమల కోసం సేకరించే భూములు బంజరు భూములై ఉండాలి. సాగుకు యోగ్యంకాని విధంగా ఉండాలి. అందువల్ల రైతులకు కూడా నష్టం ఉండదు. భూములు ఇచ్చేందుకు పెద్దగా సమస్యలు ఉండవు.
? కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
? కాలుష్యం తక్కువగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలి.
? బల్క్ డ్రగ్ ఉత్పత్తుల కంపెనీల ఏర్పాటు విషయంలో యూరోపియన్, పశ్చిమ ఆసియా దేశాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలి.
? పరిశ్రమలకు థర్మల్ విద్యుత్ కాకుండా, సోలార్ పవర్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలి.
? అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి.
? 9 ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ, బంజరు భూములను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలి.
? పరిశ్రమలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి. దీనివల్ల ఆ భూములకు ధరలు తక్కువగా ఉండటంతో పాటు భూ సేకరణకు రైతులు కూడా సహకరిస్తారు.
? రాష్ట్రంలోని గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికలు రూపొందించి ఇవ్వాలి.
? పరిశ్రమలకు కేటాయించిన భూములు, వాటిలో ఉపయోగించకుండా ఉన్న వాటిపై పూర్తి వివరాలు అందజేయాలి.

పిర్జాదిగూడ కమిషనర్ డ్యూటీ మర్చిపోయారా.?

- అక్రమ షెడ్ల కథనాలపై నోరు విప్పరు, చర్యలు తీసుకోరు ఎందుకు.?
- రెసిడెన్షియల్ జోన్ లో భారీ అక్రమ షెడ్ నిర్మాణం పట్టించుకోని పిర్జాదిగూడ కమిషనర్
- అవినీతి అక్రమాలలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ షెడ్ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కు ఫిర్యాదులు చేస్తామంటున్నా స్థానికులు
- పీర్జాజిగూడ మొదటి పౌరుడు మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మౌనం ఎందుకు.?
- పీర్జాజిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1 వ డివిజన్ సాయి నగర్ కాలనీలో భారీ అక్రమ షెడ్ నిర్మాణం
- మేయర్ డివిజన్లో అక్రమ షెడ్ నిర్మాణం మేయర్ కు తెల్వక జరుగుతుందా.?
- చర్యలు మాని చోద్యం చూస్తున్న అధికారులు ముడుపుల కోసమే మౌనం.?
- పీర్జాజిగూడ ఒకటవ డివిజన్ సాయి నగర్ కాలనీలో అక్రమ షెడ్ నిర్మాణం పై చర్యలు తీసుకోరా.?

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)

పిర్జాదిగూడ మున్సిపల్ పరిధి అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది సాక్షాత్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి డివిజన్లోని అక్రమ షెడ్లు ఏర్పాటు చేయడం సిగ్గుచేటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ మేయర్ డివిజన్ పరిధిలోనే అక్రమ షెడ్లు అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇక మేయర్ ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అక్రమ షెడ్లను ప్రోత్సహిస్తున్నారా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటూ మండి పడుతున్నారు.పీర్జాజిగూడ 1 వ డివిజన్ సాయి నగర్ కాలనీ పరిధిలో వెలుస్తున్న అనుమతుల్లేని షెడ్ల నిర్మాణాలపై ఇప్పటికీ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పత్రికలలో కథనాలు వస్తున్నా అయినా కూడా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ తనకేమీ తెలియదు అన్నట్టు వ్యవహరించడం వాళ్ళ అవినీతికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. చూసి చూడనట్టు వదిలేయడంపై లంచాలే కారణమని పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో అక్రమ నిర్మాణంవద్ద లక్షల రూపాయలు లంచంగా తీసుకుంటూ తమ విధులను మర్చిపోతున్న మున్సిపల్ అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా జనవాసాల మధ్య నిర్మించిన అనుమతులు లేని కమర్షియల్ షెడ్ వద్ద ఇంత స్థాయిలో మామూలు తీసుకుని ఆ షెడ్ పై చర్యలు తీసుకోకుండా తమ విధులను మర్చిపోతున్నారని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రేషన్ బియ్యం కల్తీని అధికారులు పట్టించుకోరా.?

- రేషన్ షాపులో బియ్యం ను బ్లాక్ మార్కెట్ తరలిస్తున్న అధికారులు పట్టించుకోరా.?
- 10 రూపాయల నుంచి 15 రూపాయల వరకు కిలో బియ్యాన్ని కొంటున్న బియ్యం దళారులు
- రేషన్ బియ్యం లో కల్తీ, బియ్యంలో బియ్యం లాంటి తెల్లని ముద్దలు
- నామమాత్రము కేసులు పెట్టి బియ్యం మాఫియాని వదిలిపెడుతున్న పోలీసులు
- కొంతమంది పోలీసుల సహకారంతో రెచ్చిపోతున్న బియ్యం మాఫియా
- ఏఎస్ఓ ల సహకారంతో బహిరంగ మార్కెట్ లో అమ్ముతున్న రేషన్ డీలర్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం కి ఉన్నంత డిమాండ్ సన్న బియ్యానికి కూడా లేదని సామాన్య మధ్యతరగతికి అందించాలన్న ఉద్దేశంతో రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుంటే కొంతమంది దళారులు ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో 15 రూపాయల నుంచి 20 రూపాయలకు కిలో చొప్పున అమ్ముకుంటున్నారు. అధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోవడంలేదని రేషన్ షాపుల్లో బియ్యం లాంటి తెల్లని ముద్దులతో కల్తీ బియ్యం వస్తున్నాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆ బియ్యాన్ని నాన పెడితే ముద్దలు ముద్దలు అవుతుందని, రేషన్ షాప్ డీలర్ కి చూపిస్తే మేమేం చేయాలి ప్రభుత్వం ఆ బియ్యాన్ని ఇచ్చింది మేము మీకు ఇచ్చామని సమాధానం చెబుతున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు రెక్కఆడితే కానీ డొక్కాడని ఎంతోమంది పేద ప్రజలు రేషన్ బియ్యాన్ని తీసుకొని తింటున్నారు. ఆ బియ్యం కూడా కల్తీ అయితే ఏం చేయాలని ఏ అధికారికి చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో దున్నపోతు మీద వర్షం పడితే ఎలా ఉంటుందో అలాంటి అధికారులు ఉండేవారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారు కాదని, రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ జరుగుతున్న కళ్ళముందే అధికారులకు తెలిసిన కమిషన్ ల కక్కుర్తి పడి చూస్తూ ఉండేవారని ఈ రేషన్ బియ్యాన్ని హోటళ్లకు, టిఫిన్ సెంటర్లకు 20 నుంచి 25 రూపాయల కిలో అమ్ముకుంటూ బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని అలాంటి వారిపై కేసులు కూడా పెడతలేరని పోలీసులకు ఈ విషయం తెలిసిన కేసులు పెట్టకుండా ఉంటున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యానికి బ్లాక్ మార్కెట్ లో విపరీతమైన డిమాండ్ ఉందని అందుకే ప్రతి ఒక్కరూ ఆ బియ్యాన్ని వండుకొని తినకుండా 10 నుంచి 20 రూపాయలకు కిలో చొప్పున అమ్ముకుంటున్నారని రేషన్ డీలర్లు రీసైకిల్ చేసి మార్కెట్లోకి కిలో 60 రూపాయలకు అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో బ్లాక్ మార్కెట్ నివారించలేక పోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పుడైనా కల్తీ బియ్యం లేకుండా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ పంపకుండా అరికట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కొంతమంది రేషన్ డీలర్లు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో తరలిస్తున్నారని, బినామీ పేర్లతో రేషన్ షాపులు నడుపుతున్నారని, బినామీ పేర్ల పైన ఎవరైతే రేషన్ షాపులు నడుపుతారో వారికి ఆ షాప్ ను ఇవ్వకుండా వేరే వాళ్ళ కేటాయించాలని, హైదరాబాద్ జంట నగరంలో ప్రతి గల్లీలో నెంబర్ ప్లేట్ లేని బండి మీద వచ్చి రేషన్ బియ్యాన్ని కొంటున్నారని ఆర్టిఏ అధికారులు నెంబర్ ప్లేట్ లేని బండ్లు కనిపిస్తే సీజ్ చేయాలని ఆదేశాలు ఉన్న ట్రాఫిక్ పోలీసులు నెంబర్ ప్లేట్ లేని బండ్లను ఎందుకు సీజ్ చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వము పేద మధ్యతరగతి ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని తినడానికి తిండి లేక బతికే ఎంతోమంది పేదలు జీవిస్తున్న రాష్ట్రంలో ప్రభుత్వము పేదలకు ఉచిత బియ్యాన్ని అందిస్తున్న కొంతమంది బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాప్ డీలర్లు బియ్యాన్ని తమకు ఇస్తే డబ్బులు ఇస్తామని చెప్పి బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బియ్యాన్ని అమ్మినా వారిపై కేసులు నమోదు చేయాలని దీనిపై తెలంగాణ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వం మాదిరిగా అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా చూడాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పరంగా మార్పులు ఉంటాయని ముఖ్యంగా పౌరసరఫరాల అధికారులపై ప్రత్యేకంగా ఉంచాలని బియ్యాన్ని ఎవరైనా కొన్న కల్తీ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నాపై నమోదైన అక్రమ కేసు కొట్టివేయండి

- హైకోర్టులో మల్లారెడ్డి పిటిషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీసులు తనపై నమోదు చేసిన కేసు అక్రమమని, దీనిని కొట్టివేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. జస్టిస్ సురేందర్ ముందుకు ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. అయితే రాజకీయ నాయకుల కేసులను విచారించే బెంచ్ ముందుకు ఈ పిటిషన్‌ను తీసుకెళ్లాలంటూ రిజిస్ట్రీని జడ్జి ఆదేశించారు. కేసు విచారణను వాయిదా వేశారు. కాగా మేడ్చల్ మండలం మూడుచింతపల్లి మండలం కేశవాపురం గ్రామంలో భూములను కబ్జా చేశారంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డిపై కొంతకాలంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఇది అక్రమ కేసు అని మల్లారెడ్డి చెబుతున్నారు.

ఉలిక్కిపడ్డ కశ్మీర్

- 5.5 తీవ్రతతో కార్గిల్‌లో భారీ భూకంపం

- జమ్మూ కశ్మీర్‌లో అరగంటలో రెండు భూకంపాలు
- లడఖ్‌లోని కార్గిల్ వద్ద మొదటి భూకంపం
- సరిహద్దుల్లోని కిష్టావర్‌లో రెండో భూకంపం



శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) కశ్మీర్ లోయను సోమవారం మధ్యాహ్నం నుంచి వరుసగా రెండు భూకంపాలు వణికించాయి. తొలుత మధ్యాహ్నం 3.48 గంటలకు భూకంపం చోటుచేసుకుంది. ఇది రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రతగా నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్‌లోని కార్గిల్‌లో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు పేర్కొంది. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు తెలిపింది. భూకంపం కారణంగా భయాందోళనలకు గురైన స్థానికులు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. అనంతరం కొద్ది నిమిషాల వ్యవధిలోనే కిష్టావర్‌లోనూ రెండో భూకంపం సంభవించినట్టు ఎన్‌సీఎస్ పేర్కొంది. కశ్మీర్ సరిహద్దుల్లోని కిష్టావర్‌లో 16 కి.మీ. లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు తెలిపింది. సాయంత్రం 4.18 గంటలకు ఈ భూకంపం సంభవించినట్టు పేర్కొంది. అయితే, భూకంప నష్టం గురించి తక్షణమే ఎటువంటి సమాచారం తెలియరాలేదని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఇటీవల కాలంలో ఉత్తర భారతదేశం, హిమాలయాల ప్రాంతం, నేపాల్‌లపై తరచూ ప్రకృతి ప్రకోపం చూపిస్తూనే ఉంది. ఇక సాధారణంగా భూ ప్రకంపనలు అయితే చాలా సార్లు వస్తూనే ఉంటాయి. ఒక్కోసారి భారీ తీవ్రతతో వచ్చిన భూకంపాలు ఆస్తి, ప్రాణ నష్టాన్నే మిగులుస్తున్నాయి. గత నెల ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం చోటు చేసుకుంది. తాజాగా నేపాల్‌లో వచ్చిన భారీ భూకంపం ధాటికి ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా తీవ్ర ప్రకంపనలు సంభవించాయి.ఉత్తర భారతం నుంచి ఈశాన్య భారత మధ్య హిమాలయ పర్వతాలు విస్తరించి ఉన్నాయి. భారత్– నేపాల్‌లో ఉన్న ఈ భాగం రెండు భారీ టెక్టోనిక్ ప్లేట్ల సరిహద్దులో (ఫాల్ట్ జోన్లు) ఉంది. దీంతో ఈ ప్రాంతాల్లో తరచుగా భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి.

ఇతరులకు బానిసలుగా మారకండి

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్

అమరావతి (ప్రశ్న న్యూస్) సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ సోషల్ మీడియాలో ఆసక్తికరంగా స్పందించారు. ఇతరులకు బానిసలుగా మారకండి అంటూ ఆయన చేసిన ట్వీట్ తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో చర్చనీయాంశంగా మారింది. లక్ష్మీనారాయణ ఎక్స్ (ట్విట్టర్)లో ప్రముఖ రచయిత డాన్ కో సందేశాన్ని పంచుకున్నారు. "మీకు ఆలోచనలు లేకపోతే చదవండి. మీకు ఆలోచనలు ఉన్నప్పటికీ వాటిని స్పష్టంగా చెప్పలేకపోతే వాటిని వ్రాయండి. మీకు ఆలోచనలు ఉండి, వాటిని అమలు చేయడానికి స్పష్టత ఉంటే నిర్మాణాత్మకంగా వ్యవహరించండి. అంతే తప్ప ఇతరులకు బానిసలుగా మారకండి" అంటూ హితబోధ చేస్తున్నట్టుగా ఉన్న ఆ వ్యాఖ్యలను లక్ష్మీనారాయణ తన ట్వీట్ లో పేర్కొన్నారు. లక్ష్మీనారాయణ 2020లో జనసేన పార్టీ నుంచి బయటికి వచ్చేసిన సంగతి తెలిసిందే.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588